


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

వరంగల్ రూరల్

16

శనివారం 6, జనవరి 2018



రారండోయ్.. ముగ్గులు వేద్దాం..

నేడు నర్సంపేటలో 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

చక్కని చుక్కల ముగ్గులకు వేళయింది.. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు.. టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు'.. వేడుకల్లో పాలు పంచుకునేందుకు మహిళామణులు అధిక సంఖ్యలో సిద్ధమయ్యారు. శనివారం నర్సంపేటలోని కాకతీయ గ్రాడ్యుయేట్స్ కళాశాలలో రంగవల్లుల పోటీ సంబురాలు జరగనున్నాయి. ఈమేరకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. వేడుకల్ని అతిథులు ప్రారంభించి, విజేతలకు బహుమతులను అందించనున్నారు.

20లో



అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్

- 24గంటల విద్యుత్‌తో చరిత్ర సృష్టించిన కేసీఆర్
- అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు
- అభివృద్ధిని చూసి ఓర్వలేకనే టీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాల విమర్శ
- ఇటుకాలపల్లి పల్లెప్రగతి సమావేశంలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

జంతు గణనకు రంగం సిద్ధం

- 22 నుంచి ప్రారంభించనున్న అటవీశాఖ
- క్రూర మృగాల లెక్కకు ప్రత్యేక పద్ధతులు
- ఆధునిక సాంకేతికతతో పక్కాలెక్క
- ఎకలాజికల్ యాప్ ద్వారా వివరాల సేకరణ

8



ఖానాపురం సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఆమ్రపాలి

'సంక్షేమం' కట్..

- మరుగుదొడ్లు పూర్తి చేయకుంటే పథకాలు నిలిపివేస్తాం
- అధికారులు, సర్పంచులు సమన్వయంతో పనిచేయాలి
- బహిరంగ మలవిసర్జన చేస్తే కేసులు పెడతాం
- ఇన్‌చార్జి కలెక్టర్ ఆమ్రపాలి
- చెన్నారావుపేట, ఖానాపురం మండలాల్లో సమీక్షా సమావేశాలు

4

మహాజాతర ఏర్పాట్లు పర్యవేక్షించని మంత్రులు 9

ఆగని మోటార్లు..

ఇన్నాళ్లు కరెంటు కొరత రైతులను వెంటాడితే.. ఒకటోతేదీ నుంచి అమల్లోకి వచ్చిన 24 గంటల సరఫరా కొత్త చిక్కులను తెచ్చిపెడుతోంది. నీటి అవసరం తీరినా మోటార్లను ఆఫ్ చేయకపోవడంతో సాగునీరు వృథాగాపోతోంది. అంతేకాదు భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. మేల్కోకుంటే రబీకి చిక్కులు తప్పవని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో అన్ని కేవీలు కలిపి 61 సబ్ స్టేషన్లున్నాయి. వీటి పరిధిలో 67,698 మోటారు కనెక్షన్లు ఉన్నాయి.

-పర్వతగిరి



4

- 24గంటల కరెంటుతో ఇక్కట్లే...
- అదేపనిగా నడుస్తున్న బోర్లు
- వృథాగాపోతున్న సాగునీరు
- అడుగంటుతున్న భూగర్భజలాలు
- వచ్చే రబీపై తీవ్ర ప్రభావం
- ఆందోళనలో జిల్లా రైతాంగం

మార్కెట్ ఉద్యోగులకు పదోన్నతి

వరంగల్ టౌన్, జనవరి 5 : వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో అసిస్టెంట్ సెక్రెటరీలుగా పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులకు పదోన్నతి లభించింది. అసిస్టెంట్ సెక్రెటరీ ఓని కుమారస్వామి పదోన్నతిపై ములుగు మార్కెట్ కార్యదర్శిగా, మరో అసిస్టెంట్ సెక్రెటరీ బియాబానీ పదోన్నతిపై కొడకండ్ల మార్కెట్ కార్యదర్శిగా బదిలీ అయ్యారు.

కేటీపీపీ రెండో దశలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం

గణపురం(జయశంకర్ జిల్లా), జనవరి 5 : గణపురం మండలం చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు(కేటీపీపీ) రెండో దశ 600 మెగావాట్ల ప్లాంటులో శుక్రవారం విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైనట్లు కేటీపీపీ సీఈ విజిరావత్ మంగేష్‌కుమార్ తెలిపారు. ఈ నెల 1వ తేదీన బాయిలర్ ట్యూబ్ లీకేజీ కావడంతో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేసిన విషయం తెలిసిందే. దీంతో మూడు రోజులు మరమ్మతులు చేపట్టి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించినట్లు సీఈ తెలిపారు.

కొనసాగుతున్న బిల్ట్ కార్మికుల దీక్షలు



కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న పోస్టల్ ఉద్యోగులు

మంగపేట(జయశంకర్ జిల్లా), జనవరి 5 : మంగపేట మండలం కమలాపురంలోని బిల్ట్ కర్మాగారంలో పనిచేస్తున్న రెగ్యులర్ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షలు శుక్రవారం నాటికి 28వ రోజుకు చేరుకోగా కార్మికులు ఆముదాల లక్ష్మారెడ్డి, మాత కృష్ణ, చిరుత వెంకటయ్య, గోస్కుల మల్లయ్య, గట్టు యాదగిరి కూర్చోగా, సంఘీభావంగా క్లరికల్ ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. కాగా, రోజువారీ వంటావార్పులో భాగంగా పోస్టల్ ఉద్యోగులు సయ్యద్‌మీర్, రమేష్ కుమార్, మెడికల్ షాపు యజమాని ఎమ్డీ.గఫార్‌లు కార్మికులకు అన్నదానం చేశారు.

వరంగల్ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లకు సీసీఐ సిద్ధం

వరంగల్ టౌన్, జనవరి 5 : వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) వ్యాపారులతో పోటీ పడి కమర్షియల్ పత్తి కొనుగోళ్లు చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ మేరకు శుక్రవారం సీసీఐ అధికారులు మార్కెట్ చైర్మన్ కొంపల్లి ధర్మరాజు, కార్యదర్శి పోలెపాక నిర్మలను కలిసి పత్తి కమర్షియల్ కొనుగోలుకు వస్తున్నామని తెలిపారు. మార్కెట్‌కు లూజు రూపంలో వచ్చిన పత్తిని కొనుగోలు చేసి నాలుగు రోజుల్లో డబ్బులు బ్యాంకు ఖాతాలో పడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సీసీఐకి అమ్మదలిచిన రైతులు నేరుగా లేదా కమీషన్ ఏజెంట్ల ద్వారా సంప్రదిస్తే పత్తి కొనుగోలు చేస్తామని తెలిపారు.

మేడారం జాతరపై సర్కారు నిర్లక్ష్యం

» హైదరాబాద్‌కే పరిమితమైన సమీక్షలు » మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి

వడ్డెపల్లి(హన్మకొండ), జనవరి 5 : దేశంలోనే అతిపెద్దదైన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు. హన్మకొండ వడ్డెపల్లిలోని జీఎంఆర్ బృందావన్ అపార్ట్‌మెంట్‌లోని తన నివాసంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం జాతరను మూడు రోజుల వ్యవధిలోనే కోటికి పైచిలుకు భక్తులు దర్శించుకోనున్నందున సమీక్షలనుహైదరాబాద్‌లోనే నిర్వహిస్తూ ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మేడారం జాతర పనులను సమీక్షించేందుకు మంత్రులు కడియం శ్రీహరి, చందూలాల్‌కు సమయం లభించడం లేదా? అని ప్రశ్నించారు. అధికారుల పర్యవేక్షణే తప్ప ఇప్పటి వరకు మేడారం జాతర జరిగే ప్రాంతాన్ని మంత్రులు సందర్శించిన దాఖలాలు లేవని దుయ్యబట్టారు. మేడారం జాతరకు జాతీయ హోదా తీసుకొస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ దిశగా ప్రయత్నాలు చేసిన దాఖలాలు లేవని ఆయన విమర్శించారు.

తమ పార్టీ ఎమ్మెల్యేల మాటలు వినలేదనే అక్కసుతోనే జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ జిల్లాల కలెక్టర్లు ఆకునూరి మురళి, ప్రీతిమీనా, శ్రీదేవసేనలను బదిలీ చేశారని గండ్ర విమర్శించారు. క్రమశిక్షణ గల కలెక్టర్లను బదిలీచేయడం టీఆర్ఎస్ ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమన్నారు. మేడారం జాతరకు సంబంధించిన పనులను నామినేషన్ పద్ధతిలో టీఆర్ఎస్ నేతలకు కట్టబెట్టలేదని కలెక్టర్ మురళిని బదిలీ చేశారని విమర్శించారు. సిరిసిల్ల నియోజకవర్గం ఇసుక మాఫియాకు అడ్డాగా మారిందని తెలిపారు. అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని ప్రధాని మోదీ దగ్గరికే తీసుకెళ్తానని ప్రకటించిన సీఎం కేసీఆర్ మాట తప్పారని అన్నారు. వర్గీకరణకోసం ఉద్యమం చేస్తున్న మంద కృష్ణ మాదిగను అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించడం దుర్మార్గమని ఆయన తెలిపారు.

మేడారం జాతరకు రాహుల్‌గాంధీ?

తాడ్వాయి మండలంలోని మేడారం జాతరకు ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీని ఆహ్వానించామని గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. రాహుల్‌గాంధీని తీసుకువచ్చే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పొడెం వీరయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు గండ్ర జ్యోతి, నమిండ్ల శ్రీనివాస్, వీసం సురేందర్‌రెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ఎన్డీ దళకమాండర్?

బయ్యారం(మహబూబాబాద్ జిల్లా), జనవరి 5 : ఎన్డీ చంద్రన్న వర్గానికి చెందిన దళకమాండర్ సూర్నపాక భద్రయ్య అలియాస్ రాంబాబును బయ్యారం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం... రాంబాబు సుమారు 12 సంవత్సరాల క్రితం అజ్ఞాతంలోకి వెళ్లాడు. కొంతకాలం దళకమాండర్లు అశోక్, సూర్యం వద్ద సభ్యునిగా పనిచేసిన రాంబాబు ఇటీవల కాలం నుంచి బయ్యారం ఏరియా దళకమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఆరోగ్యం బాగోలేక నెల రోజుల నుంచి స్వగ్రామమైన బయ్యారం మండలం కోయగూడెంలోనే ఉంటున్న రాంబాబును పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. రాంబాబుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషయాన్ని పోలీసులు ధృవీకరించడం లేదు.

రాంబాబును కోర్టులో హాజరుపర్చాలి..

అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో ఉన్న రాంబాబును పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఎన్డీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్కె ముక్తార్‌పాషా పేర్కొన్నారు.పోలీసులు రాంబాబును వెంటనే కోర్టులో హాజరుపర్చాలని డిమాండ్ చేశారు. బయ్యారం మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్డీని టార్గెట్ చేస్తూ అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని ఆరోపించారు. ప్రజా ఉద్యమాలు చేపడుతున్న ఎన్డీపై నిర్బంధం ప్రయోగించడం విచారకరమన్నారు. ఈ సమావేశంలో నాయకులు మదార్, వీరభద్రం, నాగేశ్వరరావు, వెంకన్న, సమ్మయ్య పాల్గొన్నారు.

ఇద్దరు మావోయిస్టుల అరెస్టు

ఏటూరునాగారం రూరల్ (జయశంకర్ జిల్లా), జనవరి 5 : మావోయిస్టు పార్టీకి చెందిన ప్లాటూన్ కమాండర్, మిలీషియా సభ్యుడిని ఏటూరునాగారం పోలీసులు అరెస్టు చేశారు. ఏటూరునాగారంమండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరు ల సమావేశంలో ఏఎస్పీ రాహుల్‌హెగ్డే వివరాలు వెల్లడించారు. ఛత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా బైరన్‌గడ్ తాలూకా ఉర్రెం గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ ప్లాటూన్ కమాండర్ మడివి పాండే అలియాస్ సుశీల అలియాస్ లక్ష్మి, మిలీషియా సభ్యుడు రమేష్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు.



ప్లాటూన్ కమాండర్, మిలీషియా సభ్యుడి అరెస్టు చూపుతున్న ఏఎస్పీ రాహుల్‌హెగ్డే

వెంకటాపురం(నూగూరు) పోలీసులు, సీఆర్పీఎఫ్ బెటాలియన్ వెంకటాపురం పరిసర ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో తచ్చాడుతుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ముగ్గురిని విచారించగా ఇద్దరు మావోయిస్టులుగా, మరొకరు సాధారణ మహిళగా నిర్ధారణ అయిందని తెలిపారు. అటవీ ప్రాంతంలో లక్ష్మి భుజానికి గాయం కావడంతో చికిత్స నిమిత్తం భీమవరంకుచెందిన మిలీషియా సభ్యుడు రమేష్, ఆమె వదినతో కలిసి ఛత్తీస్‌గడ్ వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేశారని ఏఎస్పీ తెలిపారు.

పాండే అలియాస్ లక్ష్మి పలు సంఘటనల్లో పాల్గొందని, 2015 జనవరిలో వాజేడు మండలం టేకులగూడెం గ్రామం వద్ద రోడ్డు పనులకు సంబంధించిన వాహనాలనుతగులబెట్టడం, అదే సంవత్సరం మేలో జెల్ల అటవీ ప్రాంతంలో కోడిజుట్టు గుట్ట వద్ద పోలీసులతో జరిగిన ఎదురుకాల్పులు, 2017 మార్చిలో పాలెం ప్రాజెక్ట్ వద్ద పోలీసులను చంపడానికి అమర్చిన మందుపాతర, అదే ఏడాది డిసెంబర్‌లో పీఎల్‌జీఏ వారోత్సవాల సందర్భంగా పోలీసులను హతమార్చడానికి కొత్తపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద గోడ పత్రికల కింద అమర్చిన బాంబు ఘటనలో ప్రధాన నిందితురాలని ఏఎస్పీ తెలిపారు. వారి వద్ద ఉన్న విప్లవ సాహిత్యంతో పాటు రూ.35 వేల నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. లక్ష్మి 2009లో మావోయిస్టుల్లో చేరిందని చెప్పారు. 2015 నుంచి మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్ అలియాస్ దూలదాదాకు టీంలో ప్లాటూన్ కమాండర్‌గా పనిచేస్తుందని ఏఎస్పీ రాహుల్‌హెగ్డే వివరించారు.ఈసమావేశంలో వెంకటాపురం(నూగూరు) సీఐ రవికుమార్, ఎస్సై కుమార్ పాల్గొన్నారు.

రవి హత్య కేసును ఛేధించిన పోలీసులు

» భార్య, కుమారుడి అరెస్టు, రిమాండ్



స్టేషన్‌లో తల్లికొడుకు అరెస్టు చూపిస్తున్న పోలీసులు

గణపురం (జయశంకర్ జిల్లా), జనవరి 5 : గణపురం మండల కేంద్రంలో ఇటీవల జరిగిన హత్య కేసును పోలీసులు ఛేధించారు. తండ్రి పాలిట కొడుకే కాలయముడై కాటికి పంపాడు. కొడుకును అడ్డుకోవాల్సిన తల్లి భర్త హత్యకు పురికొల్పింది. గణపురం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ములుగు సీఐ మినుకూరి సాయిరమణ నిందితుల అరెస్టు చూపి వివరాలు వెల్లడించారు. గణపురంకు చెందిన గడ్డం రవి (50) గతడిసెంబర్ 31న మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్య జమునతో గొడవ పడ్డాడు. రవి కోపంతో ఇంట్లో కిరోసిన్ చల్లి జమునపై కూడా పోసే ప్రయత్నం చేశాడు. దీంతో ఆమె తప్పించుకొని బయటికి వచ్చి చిన్న కుమారుడు వినోద్‌కు ఫోన్ చేసింది.

వినోద్ ఇంటికి వెళ్ళే సరికి తండ్రి లేకపోవడంతో ఫోన్ చేసి పిలిపించాడు. ఆయన రాగానే పక్కనే ఉన్న బీరుసీసాతో తలపై కొట్టడంతో కుప్పకూలిపోయాడు. ఆందోళన చెందిన వినోద్, తల్లి జమున పారిపోయే క్రమంలో రవి బతికితే మనల్ని చంపేస్తాడని కొడుకును హెచ్చరించడంతో ఇంట్లో ఉన్న గొడ్డలితో తలపై బాదారు. రక్తపుమడుగులో అతన్ని వదిలేసి తల్లి కొడుకు తమ పంట పొలం వద్దకు వెళ్ళి హత్యకు ఉపయోగించిన గొడ్డలి, బట్టలను వదిలేసి పరారయ్యారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు, బంధువులు రవిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తీసుకెళ్ళగా ఈ నెల 1వ తేదీన మృతి చెందాడు. నిందితురాలు జమున తల్లిగారి ఇల్లైన వరంగల్ రూరల్ జిల్లాలోని నల్లబెల్లి మండలం రామతీర్థం శివారు అరవయ్యపల్లికి పారిపోయింది. ఈ క్రమంలో గణపురం బస్టాండ్‌లో తల్లీ కొడుకు శుక్రవారం ఉండగా పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఈ సమావేశంలో ఏఎస్సైలు షాఖాన్, యాకూబ్‌అలీ, హెడ్ కానిస్టేబుల్ సదయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



అర్వనపల్లిలో దాడిలో తీవ్రంగా గాయపడిన బీరయ్య

బైక్‌పై వెళ్తున్న వ్యక్తి మీద రాళ్లతో దాడి

కేసముద్రం, జనవరి 5 : కేసముద్రం మండలం అర్పన పల్లి గ్రామంలో శుక్రవారం మోటార్‌సైకిల్‌పై వెళుతున్న దయ్యాల బీరయ్యపై కొందరు వ్యక్తులు రాళ్లతో దాడి చేశారు. బాధితుడి బంధువులు తెలిపిన ప్రకారం...బీరయ్య మోటార్ సైకిల్‌పై వెళుతుండగా ఇద్దరు వ్యక్తులు రాళ్లతో దాడి చేయడంతో ఆయన కిందపడ్డాడు. ఆ వెంట కర్రలతో దాడి చేసి పరారయ్యారు. ఈ దాడిలో తలకు బలమైన గాయాలయ్యాయి. ఆయన్ను 108వాహనంలో తొలుత మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తీసుకువెళ్లగా పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కన్నుంచి వరంగల్‌కు తరలించారు. భూతగాదాల నేపథ్యంలో ఈ దాడి జరిగినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

పులిపిరి ఆకు పసరుతో మటుమాయం

వరంగల్ జిల్లా :
అందమైన శరీరంపై పులిపిర్లు వచ్చి ఎంతగానో చింతిస్తున్నారా? అయితే ఇప్పుడు ఆ దిగులు అవసరం లేదు అంటున్నాడు మన వడియార మల్లిఖార్జునుడు (సేవా రత్న అవార్డ్ గ్రహీత).

వైద్యానికి దారి తీసిన విధానం



గతంలో ఈ మల్లికార్జునరావు ఒక వైద్యుని దగ్గర సహాయకుడు. అతనికి పులిపిర్లు అధికంగా వుండేవి. సదరు వైద్యులను సంప్రదించినా ఫలితం లేదు కదా అవి ఇంకా వృద్ధిచెందేవి. తీరా శ్రీశైలం అడవులనందు ఎవరో వైద్యుడు ఈ పులిపిర్లకు వైద్యం అందిస్తున్నారు అని తెలిసింది. త్వరితగతిన అక్కడికి వెళ్లగా పులిపిర్లు మటుమాయం. ఆ క్షణం నుండి ఈ మల్లికార్జునుడు శ్రీశైలంలోని ఆ పులిపిర్ల వైద్యుని వెంటపడి తను కుదరదు అన్న వినకుండా అన్నిరకాలుగా ఈ వైద్యాన్ని అవపాసన పట్టించాడు. తన గురువుగారు తనువు చాలించాక ఇప్పుడు తన శిష్యుడైన ఈ మల్లి అదే వైద్యాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తన వైద్య సేవలు అందిస్తున్నాడు.

06, 07, 08 తేదీల్లో వరంగల్ జిల్లా, హన్మకొండలోని నక్కల గుట్ట, హోటల్ హరిత కాకతీయ, హన్మకొండ నందు వైద్యం. ఒక్క చిన్న పులిపిరికి కేవలం రూ. 90/- మాత్రమే, పెద్దపులిపిరికి అదనం. షుగర్ వ్యాధిగ్రస్తులకు కుడా ఈ వైద్యం చేయబడును. ఉదయం 9.00 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు ఈ వైద్యసేవలు అందించబడును. అపాయింట్‌మెంట్స్ కొరకు ఫోన్ నం.: **9849628485**ను సంప్రదించగలరు.

మల్లి చేతిలో దివ్యమైన మూలికలు

సాధారణంగా 7 రకాలుగా కనిపించే ఈ పులిపిర్లు మనిషి శరీరంపై ఎక్కడైనా రావచ్చు. "హ్యూమన్ పాపిలోమా వైరస్" కారణం ద్వారా మరియు వంశపారంపర్యంగా కూడా ఈ పులిపిర్లు రావచ్చు. అయితే ఏ రకమైన పులిపిరినైనా సరే తను సేకరించిన పొడిని తడిపిన దూదితో పులిపిరిపై అద్ది మరుక్షణం కట్‌చేస్తాడు. అనంతరం అదే పొడిని మరలా తీసిన ప్రదేశంలో అద్దుతాడు. అంతే వైద్యం అయిపోయింది. తన 15 సం॥ల అనుభవంతో సామాన్యుల నుండి ప్రముఖులు కొన్ని వేల మంది ఈ వైద్య సేవలు పొందారు. ఈ వైద్యం మనకు అందుబాటులో వుండటం మనం గర్వించదగ్గ విషయం.

సబ్సిడీ గొర్రెల క్రయ,విక్రయం కేసులో ముగ్గురి నిందితుల అరెస్ట్

మరిపెడ, జనవరి 5 : సబ్సిడీ గొర్రెల క్రయ, విక్రయాలకు పాల్పడిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తొర్రూరు డీఎస్పీ రాజారత్నం తెలిపారు. శుక్రవారం మరిపెడ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తాళ్లవూకల్‌కు చెందిన బోయిన వెంకన్న మహబూబాబాద్ శివారు పర్వతగిరి గ్రామానికి చెందిన విజయ్ నుంచి 55 సబ్సీడి గొర్రెలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. వీటితో మరో 27 సాధారణ గొర్రెలను కొనుగోలు చేసి రెండు డీసీఎంలో తాళ్లవూకల్‌కు తరలించినట్లు తెలిపారు. ఈమేరకు విశ్వసనీయంగా అందిన సమాచారంతో పోలీసులకు అందిన సమాచారంతో సీఐ శ్రీనువాస్, ఎస్సై ప్రసాదరావు, హెడ్ కానిస్టేబుల్ బిచ్యానాయక్, పీసీలు కుమార్, సమ్మలాల్‌లు గ్రామానికి చేరుకుని గొర్రెలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కాగా నిందితులు బోయిన వెంకన్న, డీసీఎం డ్రైవర్లు మెరుగు బిక్షపతి, శ్రీశైలం అంజిబాబులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సమావేశంలో పీసీలు మంగీలాల్, మదార్, రమేష్‌లున్నారు.



నిందితులను మీడియాకు చూపుతున్న డీఎస్పీ రాజారత్నం, సీఐ శ్రీనువాస్

కాజీపేటలో రైల్వే స్టేషన్‌లో తనిఖీలు

కాజీపేట, జనవరి 5 : కాజీపేట రైల్వేస్టేషన్‌లో శుక్రవారం రైల్వే పోలీసులు వారాంతపు తనిఖీలు చేశారు. ప్లాట్‌ఫారాలు, సికింద్రాబాద్ వైపు వెళ్లు పలు రైళ్లను తనిఖీ చేశారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని వారి వివరాలు సేకరించి వదిలిపెట్టారు. తనిఖీలలో రైల్వే సీఐ వెంకటేశ్, ఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఎ.వీరన్న, ఎస్సై శ్రీనివాస్‌రెడ్డితోపాటు డాగ్‌స్క్వాడ్ బృందం పాల్గొన్నాయి.

ఎస్కాట్ విధుల్లోకి మహిళా ఆర్‌పీఎఫ్..

కాజీపేట రైల్వేస్టేషన్‌కు, మహిళా రైలు బోగీలల్లో తనిఖీలకు ప్రత్యేకంగా మహిళా రైల్వే ప్రొటెక్షన్ సిబ్బంది నియామకం జరిగింది. కాగా శుక్రవారం వీరు కాజీపేట రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎ.వీరన్నకు జాయినింగ్ రిపోర్ట్ చేశారు. ఢిల్లీ నుంచి 7గురు మహిళా కానిస్టేబుల్స్ ఉద్యోగులు బదిలీపై కాజీపేటకు వచ్చారని ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

యువతి అదృశ్యం



కె.రచన

ధర్మసాగర్, జనవరి 5: మండలంలోని ఉనికిచర్ల 54వ డివిజన్‌లో కేశబోయిన రచన అనే బాలిక అదృశ్యమైనట్లు ఎస్సై కుమారస్వామి శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు.. ఉనికిచర్లకు చెందిన రచనను ఈ నెల 3న ఇంటి వద్ద ఉంచి ఉదయం పది గంటలకు కుటుంబ సభ్యులు కూలి పనులకు వెళ్లారు. తిరిగి వచ్చేసరికి ఆమె ఇంటి వద్ద కనిపించ లేదు. దీంతో కుటుంబసభ్యులు బంధువుల ఇళ్లలో వెదికినా కూడా ఆచూకీ దొరకలేదు. తల్లి కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్లో గర్భిణికి పురిటి నొప్పులు..
ఆస్పత్రికి తరలించిన అధికారులు

కాజీపేట, జనవరి 5 : రైల్లో గర్భిణికి పురిటినొప్పులు రావడంతో 108 ద్వారా ఆస్పత్రికి తరలించారు. కాజీపేట రైల్వే అధికారులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హైదరాబాద్ నివాసి అయిన లావణ్య శుక్రవారం తన భర్త శశికాంత్‌తో కలిసి రేచ్నీరోడ్‌లో తల్లి గారింటికి వెళ్లేందుకు సికింద్రాబాద్ నుంచి బల్లార్షకు వెళ్లే భాగ్యనగర్ రైలెక్కింది. కాగా రైలు స్టేషన్ ఘన్‌పూర్ రాగానే లావణ్యకు పురటి నొప్పులు మొదలైనట్లు చెప్పారు. ప్రయాణికుల సమాచారం మేరకు 108కు సమాచారం అందించామని, రైలు రాగానే లావణ్యను కాజీపేటలో దింపి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

వార్తలు



'పల్స్'ను విజయవంతం చేయాలి

▸▸ వైద్యాధికారి ప్రగతి

వరంగల్ రూరల్ కల్చరల్, జనవరి 5: వరంగల్ రూరల్ జిల్లాలోని అన్ని గ్రామాల్లో పల్స్ పోలియోను విజయవంతం చేసేందుకు వైద్య సిబ్బంది సాయం అందించాల్సిందిగా డాక్టర్ ప్రగతి తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశం డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ వెంకటరమణ నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న నిర్వహించే పల్స్ పోలియోను విజయవంతం చేసేందుకు సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసుకోవల్సిందిగా చెప్పారు. ఇంటింటికి వెళ్లి చిన్న పిల్లలకు పల్స్ పోలియోను అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాం మనోహర్ రావు, డాక్టర్ అనురాధ, డాక్టర్ సుధీర్, డాక్టర్ శిరీష్, కాంతారావు పాల్గొన్నారు.

అగ్రంపహాడ్ జాతరకు అధిక నిధులు కేటాయించండి :చల్లా

వరంగల్‌రూరల్ కలెక్టరేట్, జనవరి 5:వరంగల్ రూరల్ జిల్లాలోని ఆత్మకూరు మండలంలో గల అగ్రంపహాడ్ సమ్మక్క- సారలమ్మ జాతరను వైభవంగా నిర్వహించేందుకు అధిక నిధులు కేటాయించండంటూ శుక్రవారం సాయంత్రం రూరల్ కలెక్టరేట్‌లో ఇన్‌చార్జి కలెక్టర్ అమ్రపాలి కాటను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. ఈ నెలలో జరిగే జాతర సందర్భంగా జాతరలో మౌలిక వసతుల ఏర్పాటుతో పాటు అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధుల కొరత ఉందని ఇది గమనించి అగ్రంపహాడ్‌జాతరను ఘనంగా నిర్వహించేందుకు అధిక నిధులను కేటాయించాలని ధర్మారెడ్డి కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా ఆమె జాతరను వైభవంగా నిర్వహించేలా చూస్తామని నిధుల కేటాయింపు కూడా త్వరలో జరుగుతుందని ఇందులో సంశయించాల్సిన సందేహం ఏమీ లేదని ఆమె అన్నారు. అభివృద్ధి పనులకు టెండర్ ద్వారా పనులు చేయించడం జరుగుతుందని తెలిపారు.

కీలకంగా సీసీ కెమెరాలు : ఎస్సై

పరకాల రూరల్: గ్రామంలో ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లుయితే నేరాలను తగ్గించడమే కాకుండా నేర పరిశోధనలో అవి కీలకంగా మారుతున్నాయని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల మండలంలోని నడికూడ గ్రామంలో సర్పంచ్ ఎంపీటీసీ దురిశెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో గ్రామస్థులకు సీసీ కెమెరాలు ఏర్పాటు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

24గంటల కరెంటుతో ఇక్కట్లే..

▸▸ అదే పనిగా నడుస్తున్న బోర్లు ▸▸ నీరు సరిపోయాక మోటార్లు బంద్ చేయని వైనం ▸▸ వృథాగా పోతున్న నీరు



ఎండిపోతున్న ఆకేరువాగు (ఇన్‌సెట్)లో అడుగంటిన బావిలో నీరు

పర్వతగిరి

సాగుకు 24 గంటల కరెంట్‌తో తిప్పలు తప్పేలా లేవు. వ్యవసాయానికి తొమ్మిదిగంటల విద్యుత్ సరఫరాను విడతలవారీగా అందించేవారు. దీంతో సాగుకు విద్యుత్ కష్టాలు తప్పడంలేదని రైతులు వాపోతుండడంతో డిస్కమ్‌లు ప్రస్తుతం 24గంటలపాటు విద్యుత్‌ను ఈనెల 1నుంచి సరఫరా చేస్తున్నాయి. కరెంటు పోయే పరిస్థితి లేకపోవడంతో అదేపనిగా బోర్లు నడుస్తున్నాయి. రైతులు తమ పొలాలకు నీళ్లు సరిపోయిన అనంతరం మోటార్లను బంద్ చేయకపోవడంతో సాగునీరంతా వృథాగాపోతోంది. వాగులు, కాలువల వెంబడి ఉన్న మోటార్లైతే ఇక నిరంతరాయంగా నడుస్తూనే ఉన్నాయి. దీంతో వాగులు ఎండిపోతున్నాయి. ఎడాపెడా నీళ్లను తోడేస్తుండడంతో భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదాలు నెలకొన్నాయి. జిల్లావ్యాప్తంగా 67,698 వ్యవసాయ కనెక్షన్లు ఉండగా దాదాపు అన్నిమోటార్లదీ ఇదే పరిస్థితి.

కరెంటు బాధలను తీర్చాలని...

వ్యవసాయానికి విడతలవారీగా కరెంటును సరఫరా చేస్తుండడంతో సాగునీరు అందడంలేదని రైతులు వాపోయేవారు. ఇచ్చే తొమ్మిది గంటల విద్యుత్‌లో రెండు, మూడుసార్లు విడతలవారీగా ఇస్తుండడంతో పంటలకు సాగునీరు సరిపోవడంలేదని రైతులు ఇబ్బందులు పడేవారు. విడతలవారీగా ఇచ్చే కరెంటులో రాత్రిపూట సైతం ఇస్తుండడంతో రైతులు రాత్రివేళల్లో బావులవద్దకు వెళ్లి ప్రమాదాలబారిన పడేవారు. దీంతో రైతుల ఇబ్బందులను తొలగించాలని ఆలోచించిన ప్రభుత్వం అదనపు నిధులతో సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లను పటిష్ఠం చేసి 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను అందించే చర్యలు చేపట్టింది. గతేడాది జూలై నెలలోనే జిల్లావ్యాప్తంగా ప్రయోగాత్మకంగా ఒక్కో ఫీడర్‌కు 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభించింది. దీంట్లో ఎదురయ్యే లోటుపాట్లను అధిగమించి డిసెంబరు 31 అర్ధరాత్రి నుంచి జిల్లావ్యాప్తంగా సరఫరాను ప్రారంభించింది. ఇక్కడ ప్రభుత్వ ఉద్దేశం మంచిదే అయినా రైతులుమాత్రం దానికి అనుగుణంగా నడుచుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.

అదేపనిగా నడుస్తున్న బోర్లు

రైతులు తమకు వీలైనప్పుడు పొలం వద్దకు వెళ్లి బోర్లు, మోటార్ల ద్వారా తమ పొలాలకు నీరు పారించుకుంటారని ఆశించి ప్రభుత్వం 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయడం ప్రారంభించింది. కానీ కొందరు రైతులు మాత్రం తమకు వీలైనపుడు వెళ్లి నీరు పారించుకుని తిరిగి వచ్చేటప్పుడు మాత్రం మోటార్లను కట్టేయడంలేదు. దీంతో బావులు, బోర్లలో ఉన్న నీరంతా పొద్దస్తమానం పంటలకు పారుతూనే ఉంది. పంటలకు పారగా నీరు వృధాగా పోతోంది. వాగులు, కాలువల వెంబడి ఉన్న మోటార్ల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ఇతరులు నీటిని పారించుకుంటారేమేనని తమ మోటార్లను నిరంతరం నడిపిస్తున్నా రు. దీంతో భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి.

ఎండుతున్న బావులు

బావులు, బోర్లు, వాగులు, చెరువు కాలువల ద్వారా సాగుచేస్తున్న రైతులు తమకు ఉన్న నీటి ఆధారంతో పంటలకు సాగునీటిని అందిస్తుంటారు. దీంతో బోరుమోటార్లు నిరంతరాయంగా నడుస్తుండడంతో బావుల్లో ఉన్న నీరు అడుగంటిపోయి బావులు ఎండిపోతున్నాయి. దీంతో బావులపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులు లబోదిబోమంటున్నారు. బావుల నీటిని సమీపంలో ఉన్న బోరుమోటార్లు లాగేస్తుండడంతో ఏంచేయాలో తోచక బావుల రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో రబీపంటల వరకు తమ బావుల ద్వారా నీరు సమృద్ధిగా ఉండి సాగు చేసేవారమని, ప్రస్తుతం 24 గంటల కరెంటుతో బోర్లు విచ్చలవిడిగా నడుస్తుండడంతో బావులు ఎండిపోయి సాగుకు నీటి లభ్యత ప్రశ్నార్థకమయ్యేలా ఉందని వాపోతున్నారు. రబీ చివరినాటికి తమ పంటల పరిస్థితి ఏంటని వాపోతున్నారు.

జిల్లాలో సబ్‌స్టేషన్లు, వ్యవసాయ కనెక్షన్ల వివరాలు

33/11 కేవీ సబ్‌స్టేషన్లు-55
132/33 కేవీ సబ్‌స్టేషన్లు-4
220/132 కేవీ సబ్‌స్టేషన్లు-2
వ్యవసాయ కనెక్షన్లు-67,698

విద్యుత్ సరఫరా సమయాన్ని కుదించాలి: మూడు అంజీనాయక్, రైతు



సాగుకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తుండడంతో ఇబ్బందులు తప్పడంలేదు. బోరుమోటార్లు నిరంతరం నడుస్తుండడంతో బావుల మీద ఆధారపడి సాగుచేసే మాలాంటి రైతులకు బావులు ఎండిపోయి ఇబ్బందులు తప్పేలా లేవు. ప్రభుత్వం పునరాలోచించి సాగుకు పగటిపూట నిర్దిష్ట సమయాల్లో నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలి.

భూగర్భజలాలు అడుగంటే ప్రమాదం: ఎర్రబెల్లి వెంకట్రావు, రైతు



24 గంటల విద్యుత్‌ను ఇవ్వడం మంచిదైనా అదేపనిగా బోర్లను నడిపించడం వల్ల భూగర్భజలాలు అడుగంటే ప్రమాదం ఉంది. రైతులు తమ సాగు అవసరాలు ముగిసిన అనంతరం బోర్లను బంద్ చేయాలి. దీంతో నీరు వృథాగా పోకుండా అరికట్టడమే గాకుండా భూగర్భజలాలను సైతం కాపాడుకోవచ్చు. నిరంతర విద్యుత్ ఉంది కదాని దాన్ని వృథా చేస్తే పంటలు చేతికొచ్చే కీలక సమయంలో సాగునీరు దొరక్క ఇబ్బందులు పడాల్సివస్తుంది.

సంక్షేమ పథకాలు కట్

▸▸ మరుగుదొడ్లు నిర్మించకుంటే పథకాలు నిలిపివేస్తాం ▸▸ బహిరంగ మలవిసర్జన చేస్తే కేసులు పెడతాం ▸▸ ఇన్‌చార్జి కలెక్టర్ అమ్రపాలి కాట

చెన్నారావుపేట జనవరి 5: గ్రామాలల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయకుంటే, ప్రతీ నెల అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిలిపివేస్తామని వరంగల్ రూరల్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ అమ్రపాలి కాట అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో 20 గ్రామ పంచాయితీలలో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులు 50శాతం పెండింగ్‌లో ఉన్నాయన్నారు.వారం రోజుల్లో పూర్తి చేయని పక్షంలో మరుగుదొడ్లు లేని వారికి విద్యుత్ సరఫరా, పింఛన్‌లు నిలిపివేయటం జరుగుతుందన్నారు. గ్రామాలల్లో 750 మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపట్ట లేదన్నారు. స్పెషల్ ఆఫీసర్‌లు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పూర్తి బాధ్యతగా తీసుకుని ఈ నెల15 లోపు పూర్తి చేయాలన్నారు. మండలంలో కేవలం 6 గ్రామాలల్లోనే మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఆరుబయట మల విసర్జన చేస్తున్న వారిని ఉదయం వేళలల్లో గస్తీ చేపట్టి, పోలీసుల సహకారంతో పట్టుకొని నాలుగు పర్యాయాలు హెచ్చరించి, మార్పు రాని పక్షంలో వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.



చెన్నారావుపేట సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ అమ్రపాలి

మరుగుదొడ్ల నిర్మాణంపై గ్రామాల వారిగా సమీక్ష

మరుగుదొడ్ల నిర్మాణ పనులు అసంపూర్తిగా గ్రామాలల్లో నిర్మాణ పనులు నిలిచిపోవడానికి గల కారణాలను గ్రామాల వారికి ఇన్‌చార్జి కలెక్టర్ అమ్రపాలి సమీక్షించారు. మొదట బాపునగర్ గ్రామంలో 233 మరుగుదొడ్లల్లో మరో 100 పెండింగ్‌లో ఉండటంతో సర్పంచ్, కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. బోజేర్వు గ్రామానికి 350 మరుగుదొడ్ల మంజూరు కాగా 100 మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపట్ట లేదు. సర్పంచ్‌ను నిర్మాణ పనులు నిలిచి పోవడానికి గల కారణలను అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు రాత్రి నుంచి మరుగుదొడ్లు నిర్మించుకోని వారికి విద్యుత్ సరఫరా నిలిపి వేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో కట్టా శేఖర్ రెడ్డి, ఎంపీపీ జక్క అశోక్, జడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి, ఎంపీడీవో లక్ష్మీప్రసన్న, తహసీల్దార్ సుభాషిణి, ఎస్సై జగదీష్, ఏపీవో జాకబ్ ఏపీఎం ఈశ్వర్, వివిధ గ్రామల సర్పంచులు, కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన చేస్తే కేసులు పెడతాం- కలెక్టర్ అమ్రపాలి

ఖానాపురం, జనవరి5: బహిరంగ మలవిసర్జన చేస్తే కేసులు పెడతామని ఇన్‌చార్జి కలెక్టర్ అమ్రపాలి అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తక్కళ్లపల్లి రవీందర్ రావు అధ్యక్షతన మరుగుదొడ్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ అమ్రపాలి, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మండంలోని 9 గ్రామాల్లోని మరుగుదొడ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బహిరంగ మలవిర్జన చేస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు. అధికారులు మరుగుదొడ్ల నిర్మాణాలపై నిర్లక్ష్యంగా ఉంటే విధుల నుంచి తొలిగించనున్నట్లు ధర్మరావుపేట పంచాయతీ కార్యదర్శి గోవిదం రాజుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎస్‌బీఎంను మహిళా సంఘల సభ్యులు ముందుకు తీసుకెళ్లాలని డీఆర్డీవో శేఖర్‌రెడ్డి సూచించారు. గ్రామాల్లో మరుగుదొడ్ల ప్రాముఖ్యతపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, జడ్పీటీసీ ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో శంకరి, తహసీల్దార్ రజిని, వైస్‌ఎంపీపీ సొంటి శారద, కోఆప్షన్ సభ్యుడు శుక్రుమియా, ఏపీవో రామకృష్ణ, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
తరుణి
THARUNI
www.andhrajyothy.com
వరంగల్ రూరల్
శనివారం
6 జనవరి 2018





స్ఫూర్తి

పట్టుదలతో... లక్ష్యం సాధించా

జీవితం అంటే పూలబాట కాదు.. ఎన్నో ముళ్లుంటాయి.. రాళ్లుంటాయి. వాటన్నింటిని అధిగమించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు అండగా ఉంటూ కుటుంబాన్ని పోషిస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తోంది ఆ యువతి. తండ్రి సింగరేణి ఉద్యోగి అయినా అనారోగ్యంతో ఉద్యోగం చేయ లేని పరిస్థితి. ముగ్గురు ఆడపిల్లలైనా మనో ధైర్యం కోల్పోకుండా ఉన్నత చదువులు చదివించిన తండ్రి రుణం తీర్చుకునేందుకు కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించింది. కుటుంబ పాలన మోస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఏఈవో పోతరవేని శ్రీకన్య విజయగాథ ఆమె మాటల్లోనే..

- **అమ్మాయిలమని అమ్మనాన్న చింతించలేదు..**
- **కష్టాలకోర్చుకుని ఉన్నత చదువులు చదివించారు**
- **రైతులకు సేవ చేయాలనే వ్యవసాయశాఖలో ఉద్యోగం**
- **తండ్రి అనారోగ్యంతో కుటుంబ పోషణ నాపై పడింది**
- **అమ్మాయిలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి..**
- **చిట్యాల మండలం వొడితెల ఏఈవో పోతరవేని శ్రీకన్య**

మాది కరీంనగర్ జిల్లా వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామం. నాన్న పోతరవేని కుమార్ సింగరేణి ఉద్యోగి. అమ్మ స్రవంతి గృహిణి. మేం ముగ్గురం ఆడ పిల్లలమే. అందరికంటే చిన్నదాన్ని నేనే.

సింగరేణి ఉద్యోగం చేసే మా నాన్న చాలీ చాలని వేతనాలతో కుటుంబాన్ని నెట్టుకవచ్చేవారు. ఉద్యోగంతో పాటు సొంతూరులో వ్యవసాయం కూడా చేసేవారు. ఏ రోజు మా నాన్న అమ్మాయిలమని దిగులుచెందకుండా మమ్ములను ఉన్నత చదువులు చదివించారు. మా పెద్దక్క అనూషను పీజీ వరకు చదివించి వివాహం చేశారు. చిన్నక్క శిరీష ప్రస్తుతం హన్మకొండలో ఎంసీఏ చేస్తోంది. నేను 1నుంచి 10వ తరగతి వరకు భూపాలపల్లిలోని సాధన హైస్కూల్‌లో చదివాను. 10వ తరగతిలో 9.8 జీపీఏ రావడంతో డిప్లొమాలో ఫ్రీ సీటు వచ్చింది. దీంతో జగిత్యాలలో 2013-15 సంవత్సరంలో డిప్లొమా పూర్తి చేశాను. కోర్సు పూర్తవగానే 2016లో ఏఈవో ఉద్యోగం సాధించేందుకు దరఖాస్తు చేసుకొని తొలుత హన్మకొండలో కోచింగ్ తీసుకున్నాను. మొదటి ప్రయత్నంలో చేరువకు దగ్గరలో విఫలమయ్యాను. ఏమాత్రం నిరాశ చెందకుండా 2017లో వెలువడిన నోటిఫికేషన్‌లో ఉద్యోగం సాధించాలనే తపనతో ఇంటి దగ్గరే ఉండి ప్రయత్నం చేసి రెండోసారి విజయం సాధించాను. ప్రభుత్వ ఉద్యోగం రావడంతో అమ్మ నాన్న కళ్లలో ఆనందాన్ని చూశాను.

రైతుల కష్టాలు స్వయంగా చూస్తున్నా..

మాది మధ్యతరగతి కుటుంబం కావడంతో నాన్న సింగరేణి ఉద్యోగి అయినప్పటికీ మాకు ఏ లోటు రావద్దనే ఉద్దేశంతో వ్యవసాయం కూడా చేసేవారు. అప్పుడు నాన్న కష్టం తెలిసినా ఎప్పుడు వ్యవసాయ పనులకు వెళ్లలేదు. ఏఈవోగా ఉద్యోగం వచ్చాక రైతుల కష్టాలు స్వయంగా చూస్తున్నా. విధుల్లో భాగంగా వ్యవసాయ క్షేత్రాలకు వెళ్తుంటే రైతుల బాధలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటే చాలా సంతృప్తిగా ఉంది.

అన్నీ తానై..

ముగ్గురు అమ్మాయిలమైనా మాకు ఏ లోటు లేకుండా పెంచి చదివించిన మా నాన్నకు మైనింగ్‌లో జరిగిన ఘటనలో కాలుకు గాయమైంది. భూపాలపల్లిలోని 8వ గనిలో విధులు నిర్వహిస్తున్న క్రమంలో మైనింగ్‌లో జరిగిన ఓ ఘటనలో కాలు ఫ్యాక్చర్ అయింది. దీంతో వైద్యులు పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేసి కాలులో రాడ్ వేశారు. సంవత్సరంపాటు అలాగే కొనసాగిన నాన్న కాలుకు ఈ మధ్య కాలంలోనే నొప్పి అధికమవడంతో ఆరు నెలల క్రితం మళ్లీ ఆపరేషన్ చేసి రాడ్ తీయించాము. దీంతో ఒకే కాలుపై బరువు పడడంతో ఆ కాలుకు కూడా నొప్పి మొదలైంది. ప్రస్తుతం నాన్న నడవలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యారు. కుటుంబ పోషణ అంతా నాపైనే పడింది. నేను చేస్తున్న ఉద్యోగం ద్వారా వచ్చే జీతంతోనే కుటుంబాన్ని పోషిస్తున్నాను. తల్లిదండ్రులకు దగ్గరగా ఉండి వారి ఆలనాపాలన చూసుకోవడం ఆనందంగా ఉంది. నేటి సమాజంలో అమ్మాయిలమని ఎవరూ కుంగిపోకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకెళితే అనుకున్నది సాధించవచ్చు. అబ్బాయిలకు దీటుగా అన్నిరంగాల్లో రాణించవచ్చు.

- కృష్ణకాలనీ(జయశంకర్ జిల్లా)



పథకం

ప్రతీ సభ్యురాలికి లబ్ధి..

స్త్రీనిధి

స్త్రీనిధి పథకం ప్రారంభమై 60నెలలు కావస్తోంది. ఈ పథకం ద్వారా మహిళ సంఘంలో ప్రతీ ఒక్క సభ్యురాలికి లబ్ధి చేకూరే విధంగా అమలు చేస్తోంది ప్రభుత్వం. మహిళలు ఒక సంఘంగా ఏర్పడాలంటే పదిమంది సభ్యులుండాలి. ఈ పథకం ద్వారా కొత్తగా ఏర్పడిన సంఘం ప్రతి నెల 100రూపాయలు సంఘం పేరు మీద పొదుపు చేస్తే తర్వాతి నెల నుంచి మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు గాను సంఘంలోని ప్రతీ సభ్యురాలికి సుమారు లక్షరూపాయలను టిని మైక్రో పేరిట రుణాలను మంజూరు చేస్తుంది. తీసుకున్న రుణానికి కేవలం 12శాతం వడ్డీతో నెలవారీగా చెల్లించుకోవచ్చు. అంతే కాకుండా పాడి గేదెలు, ఆవులు, గొర్రెలను పొందేందుకు ప్రత్యేక రుణాలు మంజూరు చేస్తుంది. ఈ పథకం సంఘంలోని సభ్యులకు ఆరోగ్య పరంగా ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే ఇరవై ఐదు వేల నుంచి లక్షరూపాయల వరకు తక్షణ రుణ సదుపాయం కల్పిస్తుంది. రుణ సదుపాయం దరఖాస్తుచేసుకున్న 48గంటల్లో దరఖాస్తుదారునికి(సంఘంలోని సభ్యురాలికి) అందుతుంది. వీటితో పాటు బ్యాంక్ లింకేజి రుణాల ద్వారా ప్రతి సంఘానికి రెండు నుంచి మూడు లక్షల వరకు అందిస్తుంది.

- మహదేవ్‌పూర్ రూరల్

సలహా

గర్భిణులు హైబీపీతో జాగ్రత్త..



గర్భం దాల్చిన మహిళలకు బీపీ, థైరాయిడ్ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. హైబీపీ వచ్చిన సందర్భంలో సకాలంలో స్పందించనట్లయితే ఫిట్స్‌వచ్చి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడవచ్చు. ఈ సమస్య వచ్చినప్పుడు తలనొప్పి, వాంతులు, కాళ్లనొప్పులు, కళ్లు మసకబారడం, సరిగ్గా కనిపించకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. వెంటనే దగ్గరలోని స్త్రీ వైద్యనిపుణులను సంప్రదించాలి. మొదటి కాన్పు, థైరాయిడ్ ఉన్నవారికి, కాన్పు వయస్సు ఆలస్యం అయినవాళ్లలో ఈ బీపీ సమస్య ఎక్కువగా వస్తుంది. బీపీ పరీక్షలను చేయించుకున్న గర్భిణులు వైద్యుల సలహామేరకు ఉదయాన్నే మందులు వేసుకోవాలి. అదే విధంగా గర్భం దాల్చిన మహిళలు 7వ నెల నుంచి ఉప్పు, కారం, పచ్చళ్ల వినియోగాన్ని తగ్గించాలి. థైరాయిడ్ సమస్య ఉన్నవారు క్యాబేజీ, క్యాలీఫ్లవర్ లాంటి ఆకుకూరలను తీసుకోకూడదు. బీపీ సమస్యలు ఉన్నవారు ఎక్కువ ప్రొటీన్‌లతో కూడిన పాలు, గుడ్లు, పప్పులు, ఆకుకూరలు లాంటి ఆహారాన్ని తీసుకోవాలి. ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే గైనకాలజిస్ట్‌ను సంప్రదించి ఆస్పత్రిలో అడ్మిట్ కావాల్సి ఉంటుంది.



డాక్టర్ సుగుణ, ఎంబీబీఎస్, డీజీవో, ములుగు

- ములుగుటౌన్

నోరూరించే ఫిష్ కర్డ్‌ఫ్రై

స్పెషల్ డిష్



కావాల్సిన పదార్థాలు

ఒక కేజీ చేపలకు రెండు స్పూన్ ఆవాలు, జిలుకర, తగినన్ని కరివేపాకులు, ఉల్లిపాయలు, ఉల్లిఆకులు, మిరపకాయలు, అల్లంపేస్ట్, రెండు స్పూన్‌ల జిలుకర, మెంతులు, ధనియాల పొడి, ఒక కోడిగుడ్డు, ఒకగ్లాసు పెరుగు, మూడు నిమ్మకాయలు, పూదిన, కొత్తిమీర, ఉప్పు, రెండు స్పూన్‌ల కారం, మూడు కప్పుల నూనె, రెండు స్పూన్‌ల పసుపు , తగినంత ఉప్పు.

తయారు చేసే విధానం

ముందుగా చేపలను శుభ్రంగా కడిగి చిన్నచిన్న ముక్కలుగా చేసి వాటికి ఉప్పు, కారం, పసుపు, అల్లం పేస్టు, పెరుగు, నిమ్మరసం, ధనియాల పొడి, జిలకర, మెంతులపొడి, కోడిగుడ్డు కొట్టి పోసి అరగంట సేపు ఆరనివ్వాలి. తర్వాత మూకుడులో నూనె పోసి జిలుకర, ఆవాలు, కరివేపాకులు, ఉల్లిఆకులు వేసి ఒక నిమిషం పాటు వేయించాలి. తర్వాత చేపముక్కలు వేసి వాటిని పది నిమిషాలు వేయించి తీయాలి. వాటిపై కొద్దిగా కారం, కొత్తిమీర, పూదీనా వేయాలి. దీంతో తయారైన ఫిష్ కర్డ్‌ఫ్రైని ఇష్టంగా తినవచ్చు. దీనిని వారం రోజుల పాటు నిల్వఉంచుకోవచ్చు.



మేరుగు మౌనిక, కొత్తపల్లి(బి)

- రేగొండ

'ఆయుత ధర్మదీక్షకు భారీగా తరలిరావాలి'

పర్వతగిరి, జనవరి 05: పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ ఈనెల 7న గజ్వేల్‌లో నిర్వహించే ఆయుత ధర్మదీక్షకు భారీగా తరలి రావాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బసికె రాజు, దామెర రాజశేఖర్ కోరారు. శుక్రవారం మండలకేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకు జరుగుతున్న పోరాటంలో భాగస్వాములై అధిక సంఖ్యలో తర లిరావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సభ్యులు కుమారస్వామి, రాజు, హరిలాల్, రవీనా, శ్వేత, వెంకటయ్య, రమేష్, మహేందర్ పాల్గొన్నారు.

అక్రమ రవాణాదారుల గప్‌చుప్

వర్ధన్నపేట, జనవరి 5 : మండలంలోని కొత్తపల్లి, ల్యాబర్తి, వర్ధన్నపేట, ఇల్లంద గ్రామాల నుంచి ఆకేరువాగులో నుంచి రోజు వందల ట్రాక్టర్లలో ఇసుకను తరలించే వారు. శుక్రవారం ఉదయం తహసీల్దార్ కనకయ్య ఆధ్వర్యంలో వాగులను సందర్శిం చారు. గురువారం ల్యాబర్తిలో 12 ట్రాక్టర్లను సీజ్ చేయడంతో ఇసుక అక్రమ రవాణాదారులు గప్‌చుప్ అయ్యారు.

'మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బీజేపీ'

వర్ధన్నపేట, జనవరి 5 : కేంద్రంలో బీజేపీ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని ఎంసీపీఐ(యు) డివిజన్ కార్యదర్శి మంద రవి అన్నారు. శుక్రవారం మండలంలోని చెన్నారంలో ఈనెల 7న గీసుగొండలో నిర్వహించనున్న ఏఐఎఫ్‌డివై జిల్లా ప్రథమ మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట యమదూతలుగా మారిందన్నారు. యువత సంక్షేమాన్ని గాలిలో వదిలేసిందని దుయ్యబట్టారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6,8,9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆరోగ్యం మెరుగువుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): సమీక్షలకు అనుకూలం. గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జన సంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రూ.10 నాణేలపై అపోహ వద్దు

» ఆర్‌బీఐ జీఎం మేఘనాథ్ జోగి » హన్మకొండలో ఘనంగా కాయిన్ మేళా



కాయిన్ మేళాలో మాట్లాడుతున్న ఆర్‌బీఐ జనరల్ మేనేజర్ మేఘనాథ్ జోగి

వరంగల్ అర్బన్ స్పోర్ట్స్ , జనవరి 5 : పది రూపాయల నాణేలు చెల్లవన్న అపోహను కూరగాయల వ్యాపారులు, చిల్లరవర్తకులు, ఆటోడ్రైవర్లు విడనాడాలని ఆర్‌బీఐ జనరల్ మేనేజర్ మేఘనాథ్ జోగి కోరారు. హన్మకొండలోని అశోకా హోటల్ ఎదురుగా మునిసిపల్ గ్రౌండ్‌లో శుక్రవారం ఆంధ్రా బ్యాంక్ ఏర్పాటు చేసిన కాయిన్ మేళా(నాణేల మేళా)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిజర్వు బ్యాంక్ మినహా ఇతరులెవరూ నాణేలు ముద్రించే అవకాశం లేనందున చెల్లవనే అపోహ సరికాదన్నారు. కాగితం నోట్లు చిరగడం, ముడతలు పడే అవకాశం ఉందని, కానీనాణేలు దీర్ఘకాలం ఉంటాయని తెలిపారు. అనంతరం మేఘనాథ్ జోషి మేళాకు హాజరైన వారికి రూ.10, రూ.5, రూ.2, రూ.1 నాణేలు పంపిణీ చేశారు.

ఈ కాయిన్ మేళాలో ఆంధ్రా బ్యాంక్ తెలంగాణ సర్కిల్ జనరల్ మేనేజర్ వి.వెంకటేశ్వర్‌రావు, వరంగల్ జోనల్ మేనేజర్ తపన్‌కుమార్ పండా, బ్యాంక్‌అధికారులు, సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ శిక్షణా సంస్థ హసన్‌పర్తిలో నిర్వహించిన బ్యాంకర్ల సదస్సులో మేఘనాథ్ జోగిపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రూపాయల నాణేలతో సహా అన్ని చిల్లర నాణేలను చెల్లించడం, స్వీకరించడంతో పాటు ప్రజల్లో అపోహను తొలగించి అవగాహన కలిగించే బాధ్యత బ్యాంకులదేనని అన్నారు. బ్యాంక్ మేనేజర్లు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన వివరణ ఇచ్చారు. ఈ సమావేశానికి ఆంధ్రా బ్యాంక్ ఏజీఎం ఏవీవీఎస్ సూర్యనారాయణ, వరంగల్‌రూరల్ జిల్లా ఎల్‌డీఎం హరిప్రసాద్, మహబూబాబాద్ ఎల్‌డీఎం రాఘవేంద్ర, జనగామ ఎల్‌డీఎం శ్రీనివాసరావు, వరంగల్ అర్బన్ జిల్లా ఎల్‌డీఎం మంగపతి, భూపాలపల్లి ఎల్‌డీఎం శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన పలు బ్యాంక్‌ల మేనేజర్లు పాల్గొన్నారు.

దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్

» 24గంటల విద్యుత్‌తో చరిత్ర సృష్టించిన కేసీఆర్ » ఇటుకాలపల్లి పల్లె ప్రగతిలో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి



పల్లె ప్రగతి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి

నర్సంపేట(వరంగల్ రూరల్ జిల్లా), జనవరి 5 : అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామంలో శుక్రవారం రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి చేపట్టిన 'పల్లెప్రగతి' కార్యక్రమంలో కడియం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఇటుకాలపల్లి సర్పంచ్ సున్నం కొమ్మాలు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే కార్యక్రమాన్ని అమలు చేసి దేశంలోనే కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అంధకారంలో మునిగిపోతుందని ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజలను భయాందోళనలకు గురిచేశారని తెలిపారు. నాలుగున్నర కోట్ల ప్రజలు ఉద్యమంలో భాగస్వాములు కావడంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కడియం శ్రీహరి తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు గడిచిపోతున్నదన్నారు. ప్రతిపక్షాలు చేసిన విమర్శలను తిప్పికొట్టి ఈ నెల 1 నుంచి రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు నాణ్యమైన కరెంట్‌ను అందించి సీఎం కేసీఆర్ చరిత్రను సృష్టించారన్నారు. రాష్ట్రంలోని 35 లక్షల మంది రైతులకు పంట రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ పెట్టుబడుల కోసం ప్రతీ రైతుకు ఖరీఫ్‌లో రూ.4వేలు, రబీ సీజన్‌లో రూ.4వేల వంతున రెండు పంటలకు గాను ఒక్కో రైతుకు రూ.8వేల పెట్టుబడి సాయం అందించడానికి నిర్ణయం తీసుకోవడం కేసీఆర్‌కే సాధ్యమైందన్నారు.

గత ప్రభుత్వాల పాలనలో సరైన విధంగా కరెంటు సరఫరా లేక పంటలు ఎండిపోయి రోడ్లపై, కార్యాలయాల ఎదుట ధర్నాలు, రాస్తారోకోలు, సబ్ స్టేషన్‌ల ముట్టడి వంటి సంఘటనలు వెలుగు చూశాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కరెంటు సరఫరా మెరుగుపడి అలాంటి సంఘటనలు వెలుగు చూడలేదన్నారు. ఇటుకాలపల్లిలో మహిళా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.20లక్షలను మంజూరు చేస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి కడియం ప్రకటించారు.

ఇటుకాలపల్లి పంచాయతీ పరిధిలోని ఇప్పల్‌తండాలో ఫ్లోరైడ్ శాతం అధికంగా వున్న నీటిని తాగి వికలాంగులుగా మారి, చిరుప్రాయంలోనే ముసలితనాన్ని అనుభవిస్తున్న విషయాన్ని పెద్ది కడియం దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఇప్పల్‌తండాలో షెడ్డు నిర్మాణంతో పాటు వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన నిధులను అందిస్తానని హామీ ఇచారు. ఇందుకు ఆర్‌డబ్ల్యుఎస్ డీఈతో అంచనాలు వేసి ప్రతిపాదనలు పంపిస్తే తక్షణమే నిధులను అందజేస్తానన్నారు. ఇటుకాలపల్లి లో శిథిలావస్థకు చేరిన ఉన్నత పాఠశాలలో అదనపు తరగతిగదులు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులను కేటాయిస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు, టీఆర్ఎస్ నేత నాగుర్ల వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, డాక్టర్ మదన్‌మోహన్, ఇటుకాలపల్లి సర్పంచ్ సున్నం కొమ్మాలు, ఎంపీటీసీ కట్ల సుధాకర్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు మచ్చిక నర్సయ్యగౌడ్, గూళ్ల అశోక్‌కుమార్, దార్ల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నేడు మానుకోట జిల్లాలో మిషన్ భగీరథ పనుల పరిశీలన

వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, సీఎంవో సెక్రెటరీ స్మితాసబర్వాల్ రాక

మహబూబాబాద్ ఆంధ్రజ్యోతి, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ పథకం పనులను పరిశీలించి సమీక్షించేందుకు జిల్లాలోని మరిపెడ మండలం మాదిరిపురానికి మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వి.ప్రశాంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ సెక్రెటరీ స్మితాసబర్వాల్ వస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.దామోదర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ నెల 6న ఉదయం 10.45 గంటలకు హెలికాప్టర్ ద్వారా మరిపెడలోని గురుకులానికి చేరుకుని అక్కడి నుంచి మాదిరిపురానికి వచ్చి మిషన్ భగీరథ పనులను పరిశీలిస్తారు. అనంతరం ఉదయం 11నుంచి 12.45గంటల వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులతో మిషన్ భగీరథ పనులపై సమీక్షిస్తారని చెప్పారు. సంబంధిత అధికారులు పూర్తి స్థాయి నివేదికలతో హాజరు కావాలని జాయింట్ కలెక్టర్ కె.దామోదర్‌రెడ్డి కోరారు.

కనీస వేతనాలివ్వకుంటే కేసులే

» జాతీయ వేజ్‌బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్ » వరంగల్ రైల్వేస్టేషన్‌లో పారిశుధ్య కాంట్రాక్టర్, రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టర్లపై ఆగ్రహం



వరంగల్ రైల్వేస్టేషన్‌లో పారిశుధ్య కార్మికుల వేతనాలను సమీక్షిస్తున్న గోవర్ధన్

గిర్మాజిపేట (వరంగల్), జనవరి 5 : వరంగల్ రైల్వేస్టేషన్‌లో పనిచేస్తున్న ప్రైవేట్ పారిశుధ్య కార్మికులకు రైల్వేశాఖ నిర్దేశించిన కనీస వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదంటూ జాతీయ వేజ్‌బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్ ప్రైవేట్ పారిశుధ్య కాంట్రాక్టర్, రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టర్‌లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వేతనాలు ఇవ్వకపోతే రైల్వే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి కేసులు పెడతామంటూ హెచ్చరించారు. కేంద్రప్రభుత్వ సంస్థలు, కార్యాలయాల్లో పనిచేస్తున్న ప్రైవేట్, కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాల అమలు తీరును తెలుసుకునేందుకు వరంగల్ రైల్వేస్టేషన్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. రైల్వేస్టేషన్‌లోని వీఐపీఛాంబర్‌లో పారిశుధ్య కార్మికులతో సమావేశమై వేతనాలను అడిగి తెలుసుకున్నారు. రైల్వేశాఖ నిర్దేశించినప్రకారం రోజుకు రూ.448లతో నెలకు రూ.11,362 చెల్లిస్తున్నారా? అని అడుగగా రూ.5,110 మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. వేతనాల రిజిస్టర్‌ను వెంటనే పరిశీలించి కాంట్రాక్టర్ తక్కువ వేతనాలు ఇస్తుంటే ఏమి చేస్తున్నావంటూ అక్కడే ఉన్న హెల్త్ ఇన్‌స్పెక్టర్ మీనాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ కలిసి కార్మికుల పొట్ట కొడుతున్నారంటూ, దీనిపై రైల్వే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి ఇద్దరిపై కేసులు పెడుతామంటూ గోవర్ధన్ హెల్త్ ఇన్‌స్పెక్టర్‌ను హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ అధికారి, వరంగల్ రైల్వేస్టేషన్ మేనేజర్ జి.వెంకటేశ్వర్లు, రైల్వే ప్రయాణికుల డీఆర్‌యూసీసీ సభ్యుడు చింతాకుల సునీల్, బీజేపీ నాయకులు రఘునారెడ్డి, రామచంద్రారెడ్డి,శ్యాం, రవీందర్, శ్రీధర్, ప్రభాకర్, పద్మ పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో లోబడ్జెట్ సినిమాలు తీస్తాం

నిర్మాత జలంధర్‌రెడ్డి, డైరెక్టర్ అన్వేష్



మాట్లాడుతున్న నిర్మాత, డైరెక్టర్

సంగెం(వరంగల్ రూరల్ జిల్లా), జనవరి 5 : గ్రామీణ ప్రాంతంలో ఇద్దరి మధ్య సాగిన ప్రేమకథను ఆధారంగా చేసుకుని సినిమాను పూర్తి స్థాయిలో లోబడ్జెట్‌తో నిర్మిస్తున్నామని సినీ నిర్మాత జలంధర్‌రెడ్డి, డైరెక్టర్ అన్వేష్ తెలిపారు. సంగెం మండలకేంద్రంలోని సంగమేశ్వరాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రుద్ర ప్రొడక్షన్స్‌లో కాదల్(నా మనసులో నీవే) అనే చిత్రాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారంతో చిత్ర నిర్మాణాన్ని పూర్తిచేస్తామన్నారు. లోబడ్జెట్ సినిమాలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతు అందజేస్తున్నందున సినిమాను గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణం చేయాలని తలంచామన్నారు. ఇందులో భాగంగా మండలంలోని ఎల్గూర్‌రంగంపేట, సంగెం తదితర ప్రాంతాల్లో సినిమాను నిర్మాణం చేస్తామని తెలిపారు. ఈ సినిమాలో ఇద్దరు యువకులు యువతి ప్రేమను పొందేందుకు గ్రామీణ ప్రాంతంలో జరుగుతున్న ఇతి వృత్తాంతమే ఈ సినిమా సాగుతుందని చెప్పారు. తెలంగాణ ప్రాంతంలో పలువురు నటనా రంగంలో ఆరితేరిన వారున్నారని చెప్పారు. వారి ప్రతిభను వెలికితీయడమే తమ ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈ నెల 11వ తేదీ వరకు మొదటి షెడ్యూల్ పూర్తి చేసుకుంటామని చెప్పారు. ఇందులో హీరోలుగా జలంధర్, విక్రమ్, రాజు, మహేష్‌లు, హీరోయిన్‌లుగా మనీష, అంకిత నటిస్తున్నారని, సహాయ నటులుగా నర్సమ్మ, సుమన్, భారత్‌ఖన్నా, జగదీశ్‌ఖన్నా, రంజిత్‌లు నటిస్తారని పేర్కొన్నారు.

మూడో రోజు కొనసాగిన రైల్వే డీఆర్ఎం ట్రోఫీ

కాజీపేట(వరంగల్ అర్బన్ జిల్లా), జనవరి 5 : కాజీపేటలోని రైల్వే ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న డీఆర్ఎం ట్రోఫీ క్రీడలు శుక్రవారం మూడో రోజుకు చేరాయి. క్యారమ్ సింగిల్స్ 14 మ్యాచ్‌లలో ఏడుగురు ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు ఎంపికయ్యారు. స్నూకర్స్ 20 మ్యాచ్‌లు పోటీల్లో పాల్గొన్నాయి. ఇనిస్టిట్యూట్ కార్యదర్శి సుదర్శన్ అధ్వర్యంలో జరుగుతున్న పోటీల్లో క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా ఇంద అనిల్, ఎస్‌కె.జానీ, సీసీఎస్ డైరెక్టర్ పాక వేదప్రకాశ్, డీవీఎస్ ప్రసాద్‌లు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కార్యవర్గ సభ్యులు తెలిపారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో జంతుగణనను చేపట్టేందుకు అటవీ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 22 నుంచి జంతుగణనను ప్రారంభిస్తారు. 29 వరకు వారం పాటు ఈ గణన సాగుతుంది. ప్రతీ నాలుగేళ్లకోసారి దేశవ్యాప్తంగా చేపట్టే జంతుగణనలో భాగంగా ఉమ్మడి వరంగల్‌లోనూ నిర్వహించనున్నారు. ఈ మేరకు అటవీ శాఖ అధికారులు సమాయత్తం అవుతున్నారు. జంతుగణనకు సిబ్బంది శిక్షణ ఇవ్వడం కూడా మొదలైంది. జంతుగణన సందర్భంగా ఉపయోగించే పరికరాలను సమకూర్చుకుంటున్నారు.



జంతు గణనకు రంగం సిద్ధం

- **ఈనెల 22 నుంచి ప్రారంభించనున్న అటవీశాఖ**
- **29 వరకు వారం రోజుల పాటు సాగనున్న లెక్కింపు**
- **శిక్షణలో నిమగ్నమైన అటవీశాఖ సిబ్బంది**
- **ఆధునిక సాంకేతికతతో పక్కాలెక్క**

హన్మకొండ, ఆంధ్రజ్యోతి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అడవి దున్నలు, చుక్కల జింకలు, ఎలుగు బంట్లు, హైనాలు, తోడేళ్ళు, నక్కలు, నెమళ్ళు, కొండ చిలువలు ఎక్కువగా ఉంటాయి. రాను రాను ఇప్పుడు వాటి సంఖ్య తగ్గుతూ వస్తోంది. అడవుల్లో ప్రస్తుతం ఏ తరహా వన్యప్రాణులు ఎన్ని ఉన్నాయి? గతంతో పోల్చితే వాటి సంఖ్య ఎంత తగ్గింది? వాటికి కారణాలు ఏమిటీ? అడవిలోని జంతుజాలాన్ని కాపాడేందుకు తీసుకోవలసిన చర్యలేమిటీ? అని నిర్ధారించేందుకు ప్రతీ నాలుగేళ్లకోసారి జంతుగణనను దేశవ్యాప్తంగా చేపడతారు.

తగ్గుతున్న వన్యప్రాణులు

అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా అడవే ఆవాసంగా జీవించే వన్యప్రాణుల సంఖ్య కూడా ఆందోళనకరమైన రీతిలో తగ్గిపోతోంది. అడవుల ఆక్రమణ, నరికివేత వల్ల వన్యప్రాణులకు తీవ్రమైన ముప్పు ఏర్పడుతోంది. దుప్పులు, నెమళ్ళు, కణుజులు, పిల్లులు, అడవి పందులు, అడవి గొర్రెలు, మణుబోతులు వేటగాళ్ళ ఉచ్చులకు బలవుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2009 సంత్సరానికి ముందు పెద్ద పులులు, చిరుత పులుల సంచారం ఉండేది. వరంగల్ రూరల్ జిల్లా ఖానాపురం మండలంలోని పాఖాల అభయాణ్యం, జయశంకర్ జిల్లా ఏటూరునాగారం, తాడ్వాయి తదితర అటవీ ప్రాంతాల్లో మూడు, నాలుగు చిరుతలు ఉండేవి. కానీ వాటి జాడ ఇప్పుడు లేదు. అవి జిల్లాల సరిహద్దులను దాటి ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళాయా లేక అంతరించి పోయాయా అన్నది తెలియరావడం లేదు. నాలుగేళ్లుగా జిల్లా అడవుల్లో పులుల ఉనికి అసలే లేకుండా పోయింది.

ప్రత్యేక పద్ధతి

సాధారణ మనుషుల జనాభా లెక్క తీయడం చాలా తేలిక. ఇంటింటికి వెళ్ళి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి విడివిడిగా లెక్కించడం ద్వారా జనాభా ఎంత ఉంది? గతంలో కన్నా ఎంత పెరిగింది? కచ్చితమైన గణాంకాలను తయారు చేయవచ్చు. కానీ జంతుగణన అలా సాధ్యం కాదు. దీనికి శాస్త్రీయమైన విధానం ఉంటుంది. ప్రత్యేకమైన పరికరాలు ఉంటాయి. పైగా అనువైన వాతావరణంలో గణనను చేపట్టాలి. జంతుగణనను దేశవ్యాప్తంగా జనవరిలోనే నిర్వహిస్తారు. జనవరి మాసం ఆకురాలే కాలం. అడవులు పలుచబడి పరిసరాలు స్పష్టంగా కనిపిస్తాయి. జంతుసంచారాన్ని సులభంగా గుర్తించవచ్చు. వాతావరణం చల్లగా ఉంటుంది. అడవిలో నీరు ఇప్పుడిప్పుడే ఇంకిపోతూ ఉంటుంది. అందుకే జంతుగణనకు అటవీ సిబ్బంది ఈ నెలను ఎంచుకుంటారు.

గణనకు ప్రత్యేక యాప్

జంతుగణన సందర్భంగా గుర్తించిన ప్రాణులకు సంబంధించిన సమాచారాన్ని ఎకలాజికల్ యాప్ ద్వారా సేకరించనున్నారు. ఉదయం 6గంటల కల్లా అటవీ ప్రాంతానికి వెళ్ళి రెండు గంటల పాటు ఆనవాళ్ళను సేకరిస్తారు. సెల్‌ఫోన్, ఇతర డిజిటల్ పరికరాల ద్వారా వాటి ఫొటోలను తీస్తారు. అక్కడి నుంచి యాప్ ద్వారా సంబంధిత ప్రాంతం, సమయాన్ని ఇంటర్నెట్‌లో నమోదు చేస్తారు. దీని వల్ల సిబ్బంది ఎటువంటి తప్పుడు నివేదికలు ఇవ్వకుండా పక్కా సమాచారం అందుతుంది. కంపార్టుమెంట్ల వారిగా సిబ్బంది ఆయా ప్రదేశాల్లో తీసిన ఫొటోలను ట్రాంజాక్విన్ లైన్ ద్వారా విశ్లేషించి జంతుగణనను నిర్వహిస్తారు. జంతుగణనలో సుమారు 80 మంది సిబ్బంది పాల్గొననున్నారు. పర్యావరణంపై ఆసక్తి కలిగిన ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ కెడెట్ల సహకారాన్ని కూడా వాడుకుంటారు.

వేరు వేరుగా..

జంతుగణన రెండు విధాలుగా చేపడతారు. అటవీ సిబ్బందిని కొన్ని బృందాలుగా చేస్తారు. ఒక్కో బృందంలో 6 నుంచి 8 మంది చొప్పున ఉంటారు. అటవీశాఖ రేంజ్ అధికారి ఈ బృందానికి నాయకత్వం వహిస్తాడు. కొన్ని బృందాలు మాంసాహార జంతువుల గణనను చేపట్టగా, మరికొన్ని బృందాలు శాకాహార జంతువులగణనను నిర్వహిస్తాయి. శాఖాహార జంతువుల గణనకు ఒక్కో బృందం రెండు కిలోమీటర్లను ఒక పాయింట్‌గా ఎన్నుకుంటుంది. దీని పరిధిలోని ప్రాంతంలో సంచరించే జంతువులను వాటి కాలుగిట్టల ముద్రలు, విసర్జిత మలము (గొత్తికలు), వాటి శరీరాల నుంచి జారి పడిన వెంట్రుకలు (బొచ్చు), ధ్వనులు (అరుపులు), వాసనను బట్టి గుర్తిస్తారు. ఈ గుర్తుల ఆధారంగా ఆ ప్రాంతంలో ఏ రకం జంతువులు ఎన్ని ఉండి ఉంటాయనేది విశ్లేషించి నిర్ధారణకు వస్తారు.

నూతన సాంకేతికతతో..:

గణన విషయంలో పాత పద్ధతులను పక్కన బెట్టి నూతన సాంకేతిక పద్ధతులను వినియోగించేందుకు అటవీశాఖ యంత్రాంగం సిద్ధమవుతోంది. ఈ మేరకు సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. సాంకేతిక పద్ధతులను ఎలా ఉపయోగించాలో, గతంలో కన్నా ఈ సారి జంతువుల లెక్కలను పక్కాగా ఎలా సేకరించాలో పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. సాంకేతిక పెరిగిన దృష్ట్యా ఈ సారి జంతుగణన సమగ్రంగా ఉండనున్నది.

పులులకో పద్ధతి

ఇక చిరుత పులులు, పెద్ద పులులు, ఇతర మాంసాహార జంతువుల గణన విషయానికి వస్తే.. 400 మీటర్ల చొప్పున ట్రాన్సలైన్ పాయింట్‌ను తీసుకొని ఆ ప్రాంతంలో తిరుగాడిన పులులు, చిరుత పులులు, పెద్ద పులులు, ఎలుగుబంట్లు, తదితర మాంసాహార జంతువుల అడుగులు, విసర్జితాలు తదితర గుర్తులను సేకరించి వాటి ఆధారంగా గణన నిర్వహిస్తారు. సాధారణంగా మాంసాహార జంతువులు అడవి మధ్యలోంచి కాకుండా ఎప్పటికీ నడిచే మామూలు దారుల గుండానే వెళతాయి. అటవీ శాఖ సిబ్బంది కూడా ఈ దారుల వెంటే ప్రయాణిస్తారు. మార్గమధ్యలో లభించే జంతువులకు సంబంధించిన ప్రతీ గుర్తును నిశితంగా గమనిస్తారు. చాలా జాగ్రత్తగా సేకరిస్తారు.

పులుల విషయంలో అయితే నీటి మడుగులు, బురదదారులను గమనిస్తూ వెళతారు. ఎక్కడైనా అడుగుల గుర్తులు కనిపిస్తే వాటిని సేకరిస్తారు. ఇందుకు ఓ శాస్త్రీయ విధానం ఉన్నది. ఏ పులి అడుగు మరో పులి అడుగుతో సమానంగా ఉండదు. పులి అడుగు కనబడగానే అది చెదిరిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. ఆ తర్వాత దానిని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో అచ్చు తీసి ఆరబెడతారు. ఈ అచ్చులోని అడుగును కొలుస్తారు. ఆని పరిమాణాన్ని బట్టి అది ఆడా, మగా, ఎత్తు, బరువు, వయసును లెక్కిస్తారు. ఇలా లభించిన అడుగులను బట్టే జంతువులను గణిస్తారు. ఇదంతా ఒక శాంపిల్ సర్వేగానే జరుగుతుంది. సేకరించిన డాటాను విశేషించి అడవిలో వాస్తవంగా ఏ జంతువులు ఎన్ని ఉన్నాయనే ఖచ్చితమైన నిర్ధారణకు వస్తారు.

అంతరిస్తున్న అడవి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 14వేల హెక్టార్లలో అడవి ఉన్నది. ఇందులో 4వేల హెక్టార్లలో పోడు సాగవుతోంది. రెండు దశాబ్దాలకాలంలో 6 శాతం అడవి అంతరించిపోయింది. జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్‌తో పాటు వరంగల్ రూరల్ జిల్లాలో కొంత ప్రాంతంలో అడవి విస్తరించి ఉన్నది. 60 శాతం అడవి భూపాలపల్లి జిల్లా పరిధిలోనే ఉన్నది. వణ్యప్రాణులు కూడా ఇక్కడే ఎక్కువగా ఉన్నాయి. జంతుగణనను ప్రధానంగా ఇక్కడే కేంద్రీకరించనున్నారు. కొత్త జిల్లాలు ఏర్పాటైన తర్వాత అటవీ శాఖ సిబ్బంది విభజన జరిగింది. ఈ దష్ట్యా జంతుగణన కూడా ఏ జిల్లాకే ఆ జిల్లాయే విడివిడిగా జరుగుతుంది.

బకాయిదారులకు బంపర్ ఆఫర్

- **ఎస్‌బీఐ 'రుణ సమాధాన్' పథకంతో రుణ విముక్తి**
- **25 నుంచి 50 శాతం పాత రుణం మాఫీ**
- **31 వరకు చెల్లింపులకు తుది గడువు**



రఘునాథపల్లిలోని ఎస్‌బీఐ బ్యాంకు వద్ద ఏర్పాటుచేసిన బ్యానర్

రఘునాథపల్లి రూరల్

బ్యాంకులో పేరుకపోయిన మొండి బకాయిల చెల్లింపులకు ఎస్‌బీఐ బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఇందుకోసం రుణ సమాధాన్ పేరుతో వినూత్న పథకాన్ని ప్రవేశపెట్టింది. గత ఐదేళ్లుగా సుమారు 2012-13 నుంచి ఇప్పటి వరకు ఏదేని ఎస్‌బీఐ శాఖలో రుణం తీసుకుని తిరిగి చెల్లించని వారికి శుభవార్త వెలువడింది. బ్యాంకుకు బకాయి పడిన మొత్తంలో సగం వరకు రుణ సమాధాన్ పేరుతో మాఫీ చేసే ప్రక్రియకు ఎస్‌బీఐ శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా చిరు వ్యాపారస్తులు, లాంగ్ టర్మ్ రుణాలు తీసుకున్న వారిని దృష్టిలో ఉంచుకుని ఎస్‌బీఐ ఈ సువర్ణ అవకాశాన్ని కల్పిస్తోందని బ్యాంకు అధికారులు తెలిపారు. నగలు, భూములను కుదవపెట్టి తీసుకున్న దీర్ఘకాలిక రుణాలకు కూడా ఇది వర్తిస్తుందని అయితే ఇందుకు కొన్ని షరతులు విధించి 25 నుంచి 50 శాతం రుణాన్ని మాఫీ చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం రైతు రుణమాఫీ కింద రూ.ఒక లక్ష లోపు ఉన్న వ్యవసాయ రుణాలను మాత్రమే మాఫీ చేయగా అంతకు మించి ఉన్న పెద్ద రుణాలు అలాగే ఉండిపోయాయి. అంతే కాదు బంగారం, నగలు కుదవపెట్టి తీసుకున్న రుణాలు కూడా మాఫీ కాలేదు. ఇలాంటి బకాయిలను క్లియర్ చేసే ఉద్దేశంతో 'రుణ సమాధాన్' పథకం కింద ఏక కాలంలో (వన్‌టైం సెటిల్‌మెంట్) మాఫీ చేయనున్నారు. ఇలాంటి అవకాశం ఎప్పటికీ ఉండదని, ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బకాయిల నుంచి విముక్తి పొందాలన్నారు. ఇందుకోసం జనవరి 31వ తేదిని గడువుగా విధించారు. అయితే రుణగ్రస్తుల నుంచి స్పందన రాకపోతే ఇచ్చిన గడువు తేదీని ముందుగానే తీసేసే అవకాశం లేకపోలేదని, అందువల్ల మొండి బకాయిదారులు త్వరితగతిన మేల్కొవాలని వారు తెలిపారు. బకాయి దారులు వెంటనే సమీపంలోని బ్యాంకును ఆశ్రయించినట్లైతే పూర్తి వివరాలు అందజేస్తారని వారు పేర్కొన్నారు.

రుణగ్రస్తులకు సువర్ణ అవకాశం

పాత రుణాలను క్లియర్ చేసుకోవాలనుకునే వారు ముందుగా బ్యాంకును సంప్రదించి అంగీకార పత్రం ఇవ్వాల్సి ఉంటుంది. అంగీకార పత్రం ఉద్దేశం ఏమిటంటే నెల రోజుల్లో రుణం చెల్లిస్తానని రాతపూర్వకంగా రాసి ఇవ్వడమే. అయితే అంగీకార పత్రం ఇచ్చే సమయంలో బకాయిపడిన రుణంలో 10 శాతం ముందుగా చెల్లించాల్సి ఉంటుంది. ఆ తరువాత నిబంధనలకు అనుగుణంగా వారి వారి రుణంలో 25 నుంచి 50 శాతం మాఫీ చేసి మిగతా రుణాన్ని క్లియర్ చేసి, పూర్తి లోన్ క్లియర్ అయినట్లుగా సర్టిఫికెట్ అందజేస్తారు. ఇలాంటి క్లియరెన్స్ సర్టిఫికెట్ పొందిన వారు తిరిగి బ్యాంకులో కొత్తగా రుణం పొందే అవకాశం ఉంటుంది.

- కె.ప్రతిమ, ఎస్‌బీఐ మేనేజర్, ఖిలాషాపూర్ బ్రాంచి

మేడారం మహాజాతర సమీపిస్తోంది... మరో మూడు వారాల్లో ప్రారంభం కానుంది.. ఇప్పటికే ముందస్తుగా భక్తులు వేలాదిగా తరలివస్తూ తల్లుల సేవలో తరిస్తున్నారు. ఎంతో ఆర్భాటంగా జాతర నిర్వహిస్తున్నామని చెబుతున్న మంత్రులు మాత్రం జాతర ఏర్పాట్లపై కన్నెత్తి చూడడం లేదు. కనీసం దేవాదాయ శాఖ మంత్రిగాని, గిరిజన శాఖ మంత్రిగాని ఇటువైపు రాకపోగా ఉమ్మడి జిల్లాకు పెద్దదిక్కుగా ఉన్న డిప్యూటీ సీఎం సైతం జాతర హడావిడి మొదలయ్యాక కనిపించిన దాఖలాలే లేవు. సమీక్షలన్నీ హైదరాబాద్‌కే పరిమితం చేశారు. జాతర ఏర్పాట్ల పర్యవేక్షణ మరిచిన మంత్రుల తీరుతో భక్తజనం ఇప్పటికే సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు.


డిసెంబర్ 23న హైదరాబాద్‌లో మేడారం జాతరపై సమీక్ష నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం, మంత్రులు(ఫైల్)

- మహాజాతర ఏర్పాట్లు పర్యవేక్షించని మంత్రులు
- రూ.80.55కోట్లు కేటాయించిన ప్రభుత్వం
- పర్యవేక్షణ లేమితో నత్తనడకన పనులు
- జాతర నాటికి పూర్తికావడం అనుమానమే
- సమీక్షలు, సమావేశాలతో హైదరాబాద్‌కే పరిమితం
- జాడలేని దేవాదాయ శాఖ మంత్రి
- అనారోగ్యంతో రాజధానిలోనే మంత్రి చందూలాల్
- రాష్ట్రమంత్రులు రారు... కానీ ఉపరాష్ట్రపతికి ఆహ్వానం
- రాష్ట్ర ప్రభుత్వ తీరుపై భక్తజనం గుర్రు

మంత్రులు రారేమీ..?

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి

మహాజాతరకు మరో 23రోజుల గడువు ఉంది. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు జరిగే ఈ మహాజాతరకు కోటి ఇరవై లక్షల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అయితే ముందస్తుగా వస్తున్న భక్తులకు కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు. తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల ఏర్పాట్లు లేవు. స్నానఘట్టాల వద్ద సౌకర్యాలు లేక మహిళలు దుస్తులు మార్చుకోలేని పరిస్థితి. ప్రభుత్వం జాతరను వైభవంగా నిర్వహించేందుకు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని రూ.80.55కోట్ల నిధులను కేటాయించింది. పనులు మొదలైనా వేగం లేకపోవడంతో జాతర నాటికి పనులన్నీ పూర్తికావడం అనుమానంగానే ఉంది.



జాతర ఏర్పాట్లు చూడరా..

మహాజాతరకు రాష్ట్రంతోపాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిషా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలిరానున్నారు. ఇప్పటికే మేడారం జాతరకు జాతీయ గుర్తింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెస్తోంది. తెలంగాణ కుంభమేళాగా ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరున్న మేడారం ఏర్పాట్లపై ఏ మంత్రి కూడా దృష్టి సారించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే భూపాలపల్లి కొత్త జిల్లాగా ఏర్పడడంతో అనుభవం లేని అధికారుల వల్ల పనులు అంతంత మాత్రంగానే సాగుతున్నాయి. పైగా రాష్ట్ర మంత్రులెవరూ పనులు పర్యవేక్షించకపోవడంతో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పనులన్నీ అసంపూర్తిగానే మిగిలిపోతున్నాయి. ఉమ్మడి వరంగల్‌జిల్లాకు పెద్దదిక్కుగా ఉన్న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రతీ జాతర సందర్భంలోనూ మేడారంలోనే రెండుమూడు పర్యాయాలు అభివృద్ధిపై సమీక్షలు పెట్టి అటు అధికారులను, ఇటు కాంట్రాక్టర్లపై పనుల్లో వేగం పెంచాలని ఒత్తిడి తెచ్చేవారు. ఈసారి ఆయన జాతర వైపు కన్నెత్తి చూడడం లేదు.

ఎప్పుడోనాలుగు నెలల క్రితం సెప్టెంబర్ నెలలో జాతరకు నిధులు మంజూరు కాక ముందే ఓ పర్యాయం అలా వచ్చి ఇలా వెళ్లారు. నిధులు మంజూరై పనులు ప్రారంభమయ్యాక ఒక్కసారి కూడా డిప్యూటీ సీఎం జాతర వైపు చూడకపోవడం భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. తన నియోజకవర్గంలోనే మేడారం జాతర నిర్వహిస్తున్నా గిరిజన శాఖ మంత్రి చందులాల్ సైతం జాతర వైపు చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. సొంత నియోజకవర్గంలో సొంత శాఖ నిర్వహిస్తున్న జాతరపై మంత్రి సమీక్షించకపోవడం ఏమిటనీ ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఐదారు నెలలుగా మంత్రి చందూలాల్ అనారోగ్యంతో హైదరాబాద్‌కే పరిమితమయ్యారు. దీంతో స్థానిక మంత్రి పర్యవేక్షణ కూడా లేకపోవడం జాతర ఏర్పాట్లలో నిర్లక్ష్యం పాతుకుపోతోంది. అలాగే దేవాదాయ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సైతం అడుగు పెట్టలేదు. గతంలో జాతరకు నెలరోజుల ముందే మేడారంను కాలినడకతో తిరిగి పర్యవేక్షించిన ఇంద్రకరణ్‌రెడ్డి ఈసారి అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. మరో 23 రోజుల్లో జాతర జరగనున్న నేపథ్యంలో జాతర వైపు రాకపోవడం.. పనులు పర్యవేక్షించకపోవడంతో భక్తజనం నుంచి విమర్శలు తలెత్తుతున్నాయి.

మేడారాన్ని జాతీయ పండుగగా నిర్వహించాలని ఢిల్లీ వెళ్లిన మంత్రి కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, కేంద్ర అధికారులతోపాటు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును ఆహ్వానించారు. ఢిల్లీ వెళ్లేందుకు వీలైన మంత్రులకు మేడారం వచ్చేందుకు వీలు దొరకడం లేదా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికైనా ఉపముఖ్యమంత్రి కడియంతోపాటు దేవాదాయ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నేతృత్వంలో మేడారంలో సమీక్ష నిర్వహించి అభివృద్ధి పనులు పర్యవేక్షించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని భక్తులు కోరుతున్నారు.

హైదరాబాద్‌కే సమీక్షలు పరిమితమా..?

మేడారం మహాజాతరకు ఏడాది ముందు నుంచే జిల్లా స్థాయిలో కలెక్టర్ నేతృత్వంలో సమావేశాలు ప్రారంభమయ్యాయి. జేసీ అమయ్‌కుమార్ నేతృత్వంలో అధికారుల బృందం శబరిమల వెళ్లి వచ్చి అక్కడి తరహాలో మేడారాన్ని అభివృద్ధి చేస్తామని ప్రణాళిక రూపొందించారు. ఆ తరువాత నెలనెలా సమీక్షలు జరిగాయి. అయితే ఈ సమీక్షలు కలెక్టర్‌తోపాటు స్థానిక అధికారులకే పరిమితమయ్యాయి. సెప్టెంబర్ 15న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి జాతరపై మేడారం ఐటీడీఏ అతిథిగృహంలో సమీక్షించారు. అప్పటి వరకు ప్రభుత్వం జాతర అభివృద్ధికి నిధులు కేటాయించలేదు. కడియం సమక్షంలోనే ప్రతిపాదనలు మాత్రం ప్రభుత్వానికి పంపించారు. కడియం సమీక్ష కూడా నామమాత్రంగానే సాగింది. ఇక మేడారంలో ఇప్పటి వరకు ఏ మంత్రి కూడా అభివృద్ధి పనులపై, జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించలేదు.

జూన్ 27న హైదరాబాద్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ నేతృత్వంలో గిరిజన మంత్రి చందూలాల్‌తో కలిసి మేడారంపై సమీక్షించారు. అక్టోబర్‌లోనూ మేడారంపై మంత్రి చందూలాల్ జిల్లా అధికారులతో సమీక్షించారు. అలాగే నవంబర్‌లో డిప్యూటీ సీఎం కడియం నేతృత్వంలో మంత్రి చందూలాల్‌తోపాటు వివిధ శాఖల అధికారులతో హైదరాబాద్‌లోనే సమీక్ష జరిగింది. తాజాగా డిసెంబర్‌లో మేడారంలో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరితోపాటు దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, గిరిజన శాఖ మంత్రి చందూలాల్ సమక్షంలో మేడారం అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తామని ముందుగా ప్రకటించారు. ఏమైందో గానీ ఆ సమీక్ష వాయిదా పడింది. తరువాత అదే సమావేశాన్ని డిసెంబర్ 23న హైదరాబాద్‌లో ఈ ముగ్గురు మంత్రుల సమక్షంలోనే నిర్వహించారు.

తల్లులకు తనవితీరా మొక్కులు


ఎత్తు బంగారంతో దర్శనం కోసం వస్తున్న భక్తులు


జంపన్నవాగు సమీపంలో వెలసిన దుకాణాలు

మేడారం, జనవరి 5 : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క-సారలమ్మలను శుక్రవారం భక్తులు భారీగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా జంపన్నవాగులో పుణ్య స్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పించి గద్దెలకు చేరుకున్నారు. ఈసందర్భంగా అమ్మవార్లకు పసుపు, కుంకుమ, బెల్లం(బంగారం), చీర, సారె తదితరాలు సమర్పించుకుని తమను చల్లంగా చూడాలని వేడుకున్నారు. అనంతరం గద్దెల పరిసరాల్లో వంటలు చేసుకుని కుటుంబ సమేతంగా విందు భోజనాలు ఆరగించారు. కాగా, వనదేవతలను టీఆర్ఎస్ ఐదు జిల్లాల యువజన నాయకుడు ఇండ్ల నాగేశ్వర్‌రావు కుటుంబ సమేతంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

మేడారంలో భక్తుల ముందస్తు సందడి


సమ్మక్కతల్లికి మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

బీటీరోడ్డు పనులు షురూ..

పర్యవేక్షించని అధికారులు


రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న దృశ్యం

మేడారం, జనవరి 5 : మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు ప్రభుత్వం రూ.80.55కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా శుక్రవారం ఆర్‌అండ్‌బీశాఖ ఆధ్వర్యంలో బీటీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. రూ.2కోట్లతో పస్రా నుంచి భూపాలపల్లికి, నార్లాపూర్ నుంచి తాడ్వాయి వరకు చేపట్టాల్సిన బీటీరోడ్డు పనులను మేడారం ఆర్టీసీ బస్టాండ్ నుంచి జంపన్నవాగు వరకు చేపట్టారు. కాగా, పనుల వద్ద సంబంధిత అధికారులు ఎవరూ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా చేపడుతున్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించడంలేదని, దీంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

SSC CGL TIER-II *MODEL PAPER*

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (1-20): The first and the last parts of the sentence are numbered 1 & 6. The rest of the sentence is split into four parts and named R Q, R, and S. These four parts are not given in their proper order. Read the sentence and find out which of the four combinations is correct. Then find the correct answer and indicate it in the Answer Sheet.

1. Today, the earth has many satellites besides the moon.
   P. But the pull of the earth keeps them from doing so.
   Q. The artificial satellites do not fall because they are going too fast to do so.
   R. They are the artificial satellites made by man and very much smaller than the moon.
   S. As they speed along, they tend to go straight off into space.
   6. As a result, they travel in an orbit round the earth,
   (A) QPSR (B) PRQS (C) SPQR (D) RQSP
2. 1. Love is one of the earliest of human passions.
   P. It is also one of the sweetest.
   Q. Love should be directed towards a worthy object.
   R. But, like all strong passions it may, if not well regulated and controlled, lead us into misery.
   S. Or it will prove in the end a source of bitterness.
   6. Love, moreover, looks forward to reciprocation,
   (A) RQPS (B) PRQS (C) PQSR (D) QRPS
3. 1. A rocket, burns a fuel that makes a great deal of gas at the back of the rocket.
   P. Ordinary fuel will burn only in air, because it needs the oxygen in the air.
   Q. A rocket can, therefore, travel outside the atmosphere in space where there is no air.
   R. This gas pushes against the rocket and sends it forward.
   S. However, rocket fuels have their oxygen in them and so they burn without air.
   6. In fact, it will travel faster in space than in the air because the friction of the air is not there to slow it down.
   (A) QSRP (B) RPSQ (C) SQRP (D) PRQS
4. 1. Some of the other patrons are even more of a problem than the theatre itself.
   P.They make noises and create disturbances at their seats.
   Q. Some act as if they were at home in their own living room watching the TV set.
   R. People are often messy, so that you're constantly aware of all the food they're eating.
   S. Many people in the theatre often show themselves to be inconsiderate.
   6. People are also always moving around near you,creat ing a disturbance and interrupting your enjoyment of the movie.
   (A) SPQR (B) PSRP (C) QRSP (D) RSQP
5. 1. A friend's rudeness is much more damaging than a stranger's.
   P. You feel hurt instead of angry.
   Q. You feel that you're being taken for granted
   R. When a friend says sharply. "I don't have time to talk to you now."
   S. When a friend shows up late for lunch or a shopping trip, with no good reason.
   6. Friends, after all, are supposed to make up for the thoughtless cruel ties of strangers.
   (A) RPSQ (B) PRSQ (C) SPQR (D) QSPR
6. 1. Even though
   P. the movie 'Avatar'
   Q. at the Box Office
   R. is doing wonders
   S. some depict the movie as
   6. being racist.
   (A) SRPQ (B) PRQS (C) QSPR (D) RSPQ
7. 1. The dollar has been
   P. and markets
   Q. weak for months
   R. have been fretting
   S. over a host of
   6. potential economic worries.
   (A) PQRS (B) SRPQ (C) QRPS (D) QPRS
8. 1. Miffed over the issue
   P. of not being given
   Q. Chetan Bhagat continues
   R. to spew anger
   S. credit for the film '3 Idiots'
   6. through his blog.
   (A) RSPQ (B) PSQR (C) SPQR (D) SRPQ
9. 1. The developer of
   P. leading real estate
   Q. one of the
   R. is Emma properties
   S. the Burj Dubai project
   6. developers in Dubai.
   (A) PQSR (B) QSRP (C) SRQP (D) PSRQ
10. 1. The agencies shall submit the bid documents
    P. their technical bid
    Q. along with definite
    R. documentary proof of
    S. eligibility criteria in
    6. as clearly mentioned.
    (A) QRSP (B) QPRS (C) SRPQ (D) PQSR
11. 1. The Indian hockey players
    P. have refused
    Q. the training camp
    R. to attend
    S. and have gone
    6. on an indefinite strike.
    (A) QPSR (B) SRPQ (C) PQRS (D) PRQS
12. 1. Though things are
    P. slowly fading away
    Q. looking a little brighter
    R. and recession is
    S. the job market still remains
    6. a little volatile.
    (A) SRPQ (B) QRPS (C) SPQR (D) PQSR
13. 1. Inherited $ 3000 but it was not sufficient to start a zoo.
    P. I discovered that most dealers would cram twenty creatures into a cage.
    Q. So I decided to become an animal collector for zoos.
    R. If they survived, they increased the price of the survivors.
    S. But it proved to be a short lived career.
    6. My cages were spacious and the animals well looked after: so I lost all my money.
    (A) SQPR (B) QPSR (C) QSPR (D) PQSR
14. 1. It was not the sort of prize one could carry home at short notice.
    P. However, they could make an exception in my case.
    Q. He pointed at a notice that winners had to remove their prizes immediately.
    R. They agreed to keep the engine at the grounds for a few days.
    S. So I asked the showman if he could help me to transport it.
    6. Then I would have to make my own arrangements to take it out.
    (A) RSQP (B) SQPR (C) PRSQ (D) QSRP
15. 1. One day at school, Newton was kicked by a bigger boy from a higher class.
    P. He also decided to beat him at lessons, and this made him study harder.
    Q. So he turned on the bigger boy and gave him a good beating.
    R. The kicking made Newton very angry.
    S. After that he improved in his studies.
    6. Perhaps the big boy who kicked Newton did a service to the world.
    (A) QRSP (B) SPRQ (C) RSPQ (D) RQPS
16. 1. Newton's head was so full of ideas that he was often quite lost in his thoughts.
    P. For a long time his guests waited for him to return.
    Q. Soon the wine, the dinner and the guests were all forgotten.
    R. Once, when he was entertaining some guests, he went out of the room to fetch some wine.
    S. On his way to the wine cellar he passed his work table.
    6. They searched and found him hard at work in his study.
    (A) SQRP (B) RSQP (C) QPSR (D) PSRQ
17. 1. Socrates
    P. never to make
    Q. a great Greek Philosopher
    R. and had resolved
    S. tried hard to control himself
    6. a show of his temper.
    (A) SRPQ (B) QSRP (C) QSPR (D) PQRS
18. 1. Most editors
    P. set aside pages or columns
    Q. of magazines and newspapers
    R. on events of the day
    S. for letters of comment
    6. or on articles in the publication.
    (A) PQRS (B) QPSR (C) QPRS (D) RPQS
19. 1. Life was
    P. had a way of leaving
    Q. interests that Ross
    R. the work for his examinations
    S. so full of other
    6. to the last minute.
    (A) PRQS (B) SQPR (C) RQSP (D) SRQP
20. 1. My aunt and mother
    P. to buy sweet-sour candies
    Q. just to get
    R. give us money
    S. rid of us
    6. in the afternoon.
    (A) PQRS (B) RPQS (C) QRPS (D) SRPQ

Directions (21-40): Find out which part of a sentence has an error and blacken the oval (⬬) corresponding to the appropriate letter (A, B, C). If a sentence is free from error, blacken the oval corresponding to (D) in the Answer Sheet.

21. Not only most of the popular tele-serials in India are illogical (A) / in their story line (B) / but also crude in their presentation. (C) / No error (D).
22. I am trying to convince my brother (A) / for the last two days to come (B) / and live with me till father's anger cools down. (C) / No error (D).
23. It is a pity that a son (A) / born from very good parents (B) / should live a life of misery and deprivation of the worst order. (C) / No error (D).
24. I would have asked my friend (A) / to leave my house at once(B) / if my father would not have been at home and awake. (C) / No error (D).
25. My friends Rishi and Sohan (A) / are very industrious and sincere (B) / but I like the latter most. (C) / No error (D).
26. At night, a galaxy of stars are seen in the sky (A) / but in the light of the sun (B) / we are unable to see them. (C) / No error (D).
27. Nothing but books were set on fire in the building (A)/and other things (B) / remained intact. (C)/No error (D).
28. Cannot you see that the gentry (A) / is objecting to loud music ? (B) / You cannot play loud music here. (C) / No error (D).
29. Sir, your responsibilities includes (A) / working with the editors on all aspects (B) / of the editorial process. (C) / No error (D).
30. Please never insist to go out alone (A) / or I will have to (B) /lock you in the room. (C) /No error (D).
31. Reformatory measures adopted by the government (A)/ indicate that 1991 marked (B) / the end of an era. (C) / No error (D).
32. While grouping the words (A) / care have been taken to include the role (B) /that grammar plays in a language. (C) / No error (D).
33. Between the years 2000 from 2003 (A) /I worked as (B)/ the centre head of a small institute. (C)/No error (D).
34. She dare not to go out in a dark night, (A) / because she is a very (B) / timid kind of creature. (C)/No error (D).
35. Distrust seems to be a factor (A) / borne out of (B) / prevailing circumstances. (C) / No error (D).
36. America is neither in favour of arms race (A) / or in favour of (B) / simple nuclear disarmament. (C) / No error (D)
37. Naturalisation is the (A) / process by which (B) / a immigrant becomes a citizen of his new country. (C) / No error (D).
38. A high fat diet not only increases the risks (A) / of heart ailments (B) / however also that of other disorders. (C) / No error (D).
39. When two vowel sounds occurs in direct succession, (A) / the transition between them (B) / is often difficult to make.(C) / No error (D).
40. The perquisites was paid to (A) / avoid the impasse altogether, (B) /and to facilitate smooth functioning of the organization. (C) / No error(D).

KEY						
		11. D	17. B	23. B	29. A	35. B
1. D	6. B	12. B	18. B	24. C	30. A	36. B
2. B	7. D	13. C	19. B	25. C	31. B	37. C
3. B	8. B	14. B	20. B	26. A	32. B	38. C
4. C	9. C	15. D	21. A	27. A	33. A	39. A
5. A	10. A	16. B	22. A	28. *	34. A	40. A

(*): 'are' in place of 'is' as genttry is plural noun. Change 'cannot' into 'can't'

పై ప్రశ్నపత్రాన్ని 'నంద్యాల అకాడమి' నిపుణుల బృందం రూపొందించింది.

(మిగతా రేపటి పేజీలో)

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

అడ్మిషన్స్

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16

వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

సంక్షిప్త వార్తలు

ఇంటిగోడ కూలి ఇద్దరికి గాయాలు

రాయపర్తి, జనవరి 5 : మండల కేంద్రంలోని చందుబజార్‌లో అర్ధరాత్రి ఇంటి గోడ కూలి ఇద్దరికి గాయాలైన సంఘటన గురువారం రాత్రి జరిగింది. బాధితుడు మంచాల వెంకటయ్య కథనం ప్రకారం.. కుటుంబ సభ్యులు బుచ్చయ్య, లింగయ్యలతో కలిసి ఇంట్లో నిద్రిస్తుండగా రాత్రి ఒక్కసారిగా ప్రమాదవశాత్తు ఇంటి గోడ కూలింది. దీంతో వెంకటయ్య, లింగయ్యకు గాయాలు కాగా వారిని ఆస్పత్రికి తరలించారు.

ముగ్గురిపై కేసు

చెన్నారావుపేట, జనవరి5 : మండలంలోని అమీన్‌పేట గ్రామ శివారు రేసులబోడు తండాలో వ్యక్తిని కొట్టిన కేసులో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ శుక్రవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. తండాకు చెందిన బాదావత్ బాలును చేతి పంపు విషయంలో గుగులోతు బీక్యా, కోటేశ్వర్, వెంకటేష్ దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఖానాపురం, జనవరి5: రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని రెండో బస్టాండ్ వద్ద శుక్రవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. నర్సంపేటకు చెందిన సురేష్ బుధరావుపేట నుంచి ద్విచక్రవాహనంపై నర్సంపేట వైపు వెళ్తుండగా నర్సంపేట నుంచి కొత్తూరు గ్రామానికి వెళ్తున్న ఓ ప్రైవేటు స్కూల్ బస్సును ఢీ కొట్టాడు. దీంతో సురేష్ కాలుకి గాయాలయ్యాయి. అతడిని నర్సంపేటలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

పరకాల రూరల్, జనవరి 5: మండలంలోని పోచారం గ్రామానికి చెందిన ముంజాల రమేష్ (40) అనే వ్యక్తి హన్మకొండలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 1న పరకాల నుంచి పోచారానికి ద్విచక్రవాహనంపై వెలుతుండగా ప్రమాదవశాత్తు ఆలియాబాద్ గ్రామశివారులో అదుపుతప్పి కిందపడిపోవడంతో తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 వాహనం ద్వారా హన్మకొండలో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సర్వర్ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

శాయంపేట, జనవరి 5: ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. వసంతాపూర్ వద్ద తనిఖీ నిర్వహిస్తుండగా కొప్పుల గ్రామానికి చెందిన కుర్రైరాజు ఇసుక తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఏస్సై తెలిపారు.

ఓడీఎఫ్ లక్ష్యాన్ని సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అమ్రపాలి

ఇన్‌చార్జి కలెక్టర్ అమ్రపాలి

వరంగల్ రూరల్ కలెక్టరేట్, జనవరి 5: జిల్లాలో ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తుందని అందుకు అనుగుణంగా ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొని ఓడీఎఫ్ లక్ష్యాన్ని సాధించాలని లేకుంటే వారికి వచ్చే రేషన్, పింఛన్, కరెంట్‌ను కట్ చేసేలా చర్యలు తీసుకోవాలంటూ ఇన్‌చార్జి కలెక్టర్ అమ్రపాలి అధికారులకు ఆదేశాలిచ్చారు. శుక్రవారం సాయంత్రం రూరల్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఒక్కో శాఖకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలసత్వంగా ఉండే ఎంపీడీవోలపై సీరియస్ అయ్యారు. రాయపర్తి , చెన్నారావుపేట, వర్ధన్నపేట మండలాల్లో మరుగుదొడ్ల నిర్మాణం మరీ వెనుకబడి ఉండటం ఏంటని ఎంపీడీవోలను ప్రశ్నించారు. జిల్లాను ఓడీఎఫ్ జిల్లాగా ప్రకటించేందుకు లక్ష్యంతో ముందుకెళ్తుంటే మీరు ఇలా నిర్లక్ష్యంగా ఉంటే సహించేంది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా మరుగుదొడ్ల నిర్మాణంలో వేగం పెంచాలని ఇందుకోసం స్థానికంగా ఉండే మేస్త్రీల వివరాలను, ఫోన్ నెంబర్లను సేకరించాలని ఆమె ఆదేశించారు. శనివారం సాయంత్రం లోపు మేస్త్రీల వివరాలన్ని నివేదిక రూపంలో అందించాలన్నారు. జనవరి 31వ తేదీ వరకు జిల్లాను బహిరంగ మల, మూత్రవిసర్జన రహిత జిల్లాగా (ఓడీఎఫ్) ప్రకటించేందుకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ట్రెయినీ కలెక్టర్ సంతోష్, డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి, ఎంపీడీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

అలసత్వం పై సీరియస్‌గా ఉంటా..

అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని లేకుంటే తాను ఊరుకునేదిలేదని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా ఓ అధికారి సమీక్షా సమావేశంలో మీడియా ప్రతినిధులు ఉన్నారని కలెక్టర్‌కు పేపర్‌పై రాసి ఇవ్వగా స్పందించిన కలెక్టర్ పేపర్లో వచ్చినా పర్వలేదు కాని అలసత్వ అధికారులపై నా తీరు సీరియస్‌గానే ఉంటుందని ఆమె నవ్వుతూ అన్నారు.

పంట బీమాను వెబ్ పోర్టల్‌లో నమోదు చేయండి

2017- 18 సంవత్సరానికి పంట బీమా చేసుకున్న రైతుల వివరాలను వెబ్‌పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్ అమ్రపాలి బ్యాంకర్లను ఆదేశించారు. బీమాపై బ్యాంకర్లు, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో సమీక్షించారు. బ్యాంకర్లకు వెబ్ పోర్టల్ లో వివరాల నమోదుపై 11వ తేదీన అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల ద్వారా అందిస్తున్న ఆర్థిక చేయూత పథకం ద్వారా లబ్ధిదారులకు రుణాలను అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు.

రూరల్ జిల్లా టీజీవో క్యాలెండర్‌ను టీజీవోస్ నాయకులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.

15లోగా రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులు తీసుకెళ్లాలి..

ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులు 15వ తేదీ లోగా తీసుకుపోవాలని అమ్రపాలి కాట ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యానికి సంబంధించి చివరి తేదీ ఈనెల 15న నిర్ధారించడం జరిగిందని ఇట్టి మార్పు జనవరి 2018 నుంచి అమలులోకి వస్తుందని తెలిపారు.

ఇళ్ల స్థలాల కోసం సీపీఐ ఆందోళన

వర్ధన్నపేట, జనవరి 5 : మండల కేంద్రంలోని 195 సర్వేనెంబర్‌లోని ప్రభుత్వ భూమిలో సీపీఐ ఆధ్వర్యంలో ఇల్లులేని నిరుపేదలు గుడిసెలు వేసుకోవడానికి యత్నించగా గురువారం రెవెన్యూ అధికారుల జోక్యం చేసుకుని డబుల్ బెడ్‌రూం పథకం వర్తింప చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. 2007లో ఈ ప్రభుత్వ భూమిలో సీపీఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న 40 మందిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆపార్టీ జిల్లా సమితి సభ్యుడు ఎలుమకంటి శ్రీనివాస్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుపేదలకు నివేశిత స్థలాలతోపాటు డబుల్‌బెడ్‌రూమ్ పథకాన్ని వర్తింప చేస్తామని ఓట్లను దండుకుని గద్దెనెక్కగానే వాటిని తుంగలో తొక్కిందన్నారు. అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు గడిచినా పేదల సంక్షేమం కోసం కృషి చేసింది శూన్యమన్నారు. తహసీలాద్ర్ సూచనల మేరకు ఆర్ఐ శ్రీనివాసరావు సంక్రాంతి పర్వదినం తరువాత డబుల్ బెడ్‌రూమ్ పథకం వర్తింప చేసేవిధంగా చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించామన్నారు. కార్యక్రమంలో కొండేటి రామకృష్ణ, ఐత రేణుక, అహల్య, సక్కుబాయి, లక్ష్మీ, మౌనిక, అనిత, సావిత్రి, ఎలీషా, రజిని, గట్టయ్య, ఉపేంద్ర, హైమావతి పాల్గొన్నారు.



ఆందోళన నిర్వహిస్తున్న గుడిసెవాసులు

తండ్రి మందలించాడని కూతురి ఆత్మహత్య

డోర్నకల్, జనవరి5: తండ్రి మందలించాడని మనస్థాపానికి గురై కూతురు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన డోర్నకల్ మండలం ముల్కలపల్లి గ్రామంలో జరిగింది. డోర్నకల్ సీఐ రాజయ్య శుక్రవారం తెలిపిన వివరాలా ప్రకారం.. గ్రామానికి చెందిన బానోతు స్వప్న (16) ఖమ్మంలో ఉమెన్స్ కాలేజిలో ఇంటర్ మొదటిసంవత్సరం చదువుతుంది. ఇంట్లోని బీరువాకు తన ఫొటోను అతికించటంతో తమ్ముడు ఆ ఫొటోను చించివేశాడు. దీంతో అక్కతమ్ముళ్ల మధ్య వాగ్వివాదం జరగటంతో తండ్రి వెంకన్న చిన్నవాడైన తమ్ముడిని తిడతావా అని స్వప్నను మందలించటంతో మనస్థాపానికి గురి గురువారం రాత్రి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన్నట్లు సీఐ తెలిపారు.



మృతి చెందిన స్వప్న

భూములను పరిశీలించిన జేసీ



దీక్షకుంటలో భూములను పరిశీలించిన జేసీ హరిత

నెక్కొండ, జనవరి 5: మండలంలోని దీక్షకుంట గ్రామంలో శుక్రవారం సాయంత్రం రైతులకు సంబంధించిన భూములను జేసీ హరిత పరిశీలించారు. గ్రామానికి చెందిన కొందరు రైతులు ఇటీవల జేసీని కలిసి దళితులకు మూడెకరాల భూ పంపిణీకి తమ భూములను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆభూముల వివరాలను తెలుసుకునేందుకు రెవెన్యూ అధికారులతో కలిసి జేసీ పరిశీలించారు. రైతులు అందించనున్న 39 ఎకరాల భూ వివరాలపై సమగ్ర సర్వే చేసి రిపోర్టు అందించాల్సిందిగా మండల రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేష్, తహసీల్దార్ విశ్వనారాయణ, భాస్కర్‌రెడ్డి, కట్కూరి కొండల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి. కొమ్మాలు పాల్గొన్నారు.

'పాకాల' ను పరిశుభ్రంగా ఉంచాలి

ఖానాపురం, జనవరి 5: పాకాల పర్యాటక ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఎస్సై అభినవ్ అన్నారు. శుక్రవారం పాకాల సరస్సు వద్ద, కట్టపైన, బోటింగ్ ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యటనకు వచ్చే పర్యాటకులకు ఇబ్బందులు కలిగించరాదని, మద్యపానం సేవించరాదని, సరస్సులోకి దిగరాదని సూచించారు. పాకాల పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలు చేయడం చట్టరిత్య నేరం అన్నారు. మండల కేంద్రం శివారులోని పాకాల బ్రిడ్జి వద్ద, బస్టాండ్ ప్రాంతాల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పీసీలు సునీల్, ప్రదీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పాకాలలో హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేస్తున్న ఎస్సై అభినవ్

నర్సంపేట

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జైపాల్‌రెడ్డి

నల్లబెల్లి, జనవరి 5 : మండల కేంద్రంలో మల్లాడి జైపాల్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్లను ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. రెడ్డి సామాజికవర్గంలో వెనుకబడిన వారు ఉన్నారన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, దామోదర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, శివారెడ్డి, విజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పబ్లిక్ వాయిస్

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి


కొలిపాక భాస్కర్, తిమ్మంపేట

మండలంలోని తిమ్మంపేట నుంచి మల్లంపల్లి గ్రామం వరకు అధ్వాన స్థితికి దిగజారిని రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి. కంకర తేలి గుంతల మయంగా మారింది. ఈ రోడ్డుపై ప్రయాణించడానికి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. బస్సుల్లో, ఇతర వాహనాల్లో తిమ్మంపేట, మహ్మదాపురం, మగ్రిపల్లి గ్రామాల ప్రజలు ఇబ్బందులు ప్రయాణించడానికి పడుతున్నారు. నిధులు మంజూరై నెలలు గడిచిపోతున్నా రోడ్డు నిర్మాణ పనులు జరగడం లేదు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి.

-దుగ్గొండి

హలో.. హలో..



దుగ్గొండి అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్, సత్యనారాయణరావు	7680906599
ఎంపీడీవో పల్లవి,	9989336748
సీఐ, బొనాల కిషన్	9440795245
ఎస్సై భాస్కర్‌రెడ్డి	9440904642
ఏవో దయాకర్	7288894757
పీహెచ్‌సీ డాక్టర్ కొంరయ్య	9490340968
డాక్టర్ భావన కేశవపురం	7989692262

మార్కెట్ ధరలు



నర్సంపేట మార్కెట్‌లో కూరగాయల ధరలు (కిలోకు)(రూ.లలో)

టమోట	రూ.10
బీరకాయ	రూ.40
బెండకాయ	రూ.15
చిక్కుడుకాయ	రూ.40
పచ్చి మిర్చి	రూ.30
క్యారెట్	రూ.40
దొండకాయ	రూ.20
వంకాయ	రూ.15
దోసకాయ	రూ.10
క్యాబేజీ	రూ.20
కాకరకాయ	రూ.30
ఆలుగడ్డ	రూ.15
గొంగూర కట్ట ఒకటి	రూ.05
కొత్తిమీర	రూ.100
పుదీన	రూ.75

- నర్సంపేట

ఆలయ దర్శనం

శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఉదయం 5గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8గంటల వరకు అమ్మవారికి దూపదీప నైవేద్యం నిర్వహిస్తారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన


నారక్కపేటలో భవన పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి


గుడ్డెల్లుగలపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

నల్లబెల్లి, జనవరి5 : మండలంలోని నారక్కపేటలో శుక్రవారం రూ.5లక్షలతో చేపట్టిన పద్మశాలి నూతన భవనం, రుద్రగూడెంలో రూ.5లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా నారక్కపేటలో జరిగిన సమావేశంలో పద్మశాలి కుటుంబాలకు చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిమిత నిధులు ఉన్నా పల్లెలో ప్రజలకు అవసరమైన అభివృద్ధిని చేపడుతున్నానన్నారు. గ్రామాల్లోకి రాత్రుల్లు ఒకరు, పగలు మరొకరు పగటి వేషగాళ్లుగా వస్తున్నారని హెద్దేవా చేశారు. అధికారంలో ఉండి నాలుగేళ్లుగా గ్రామాల మొఖం చూడని నాయకులు ఎన్నికలు సమీపిస్తుండగానే అభివృద్ధిని తానే చేస్తున్నానంటూ యాత్రలు చేస్తూ అమలుకు నోచుకొని హామీలను గుప్పిస్తున్నారన్నారు. టీఆర్ఎస్ నాలుగేళ్ల పాలన గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించలేక పోయిందన్నారు. పదవి రాకపోవడంతో నాలుగేళ్లుగా ప్రజలకు దూరంగా ఉన్న మరో పార్టీ నాయకులు అర్థంలేని ప్రకటనలు చేస్తున్నాడన్నారు. నాలుగేళ్లలో ప్రతీ గ్రామంలో తాను చేసిన అభివృద్ధికి ప్రజలు సహకరిస్తున్నారని ఆయన తెలిపారు. బురద జల్లితే ప్రజలు వారి మొఖాలపై పేడ చల్లుతారని ఆయన హెచ్చరించారు. కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హింగె మురళీధర్, నల్లబెల్లి, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి, లక్ష్మన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైనాల అశోక్, కార్తీక్, గ్రామ శాఖల అధ్యక్షులు వక్కల చంద్రమౌళి, అజ్మీర తిరుపతి, రాజిరెడ్డి, చిందం రవి, రాజ్‌కుమార్, కుమార్, రాజేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో...

దుగ్గొండి, జనవరి5: మండలంలోని గుడ్డెల్లుగలపల్లిలో రూ.5లక్షలతో నిర్మించే మహిళా భవన నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తనవంతు బాధ్యతగా హర్నిశలు కృషి చేస్తున్నానన్నారు. గ్రామాల్లో మౌలిక సమస్యలు గుర్తించి తక్షణమే పరిష్కారిస్తున్నానన్నారు. కార్యక్రమంలో మహిళాసంఘం అధ్యక్షురాలు లలిత, వైస్ఎంపీపీ ఊరటి మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, హింగే మురళధర్, లంక మురళీ, శంకేసి కమలాకర్, కొల్లూరి రాజు, తొర్రురు భిక్షపతి, రాజేశ్వర్‌రావు, ముసుకు రాజు, కూసరాజు, రోహిత్, భరత్‌రెడ్డి, మాదాసి సాంబయ్య, లక్ష్మన్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు...

మండలంలోని గుడ్డెల్లుగలపల్లిలో ఎమ్మెల్యే మాధవరెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిలో పోషాలు, రాజన్న, నర్సయ్య, సంతోష్, చిరంజీవి, నగేశ్, రవి తదితరులు ఉన్నారు.

చెన్నారావుపేట...

చెన్నారావుపేట జనవరి 5: మండలంలోని కోనాపురంలో గురువారం రాత్రి వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మయా మాటలతో మోసం చేస్తుందని అన్నారు. ప్రతీ గ్రామంలో అభివృద్ధి పనులు చేయడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జక్క అశోక్, జడ్పీటీసీ రాంరెడ్డి, చెర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ రాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు కల్లెపు రాజశేఖర్‌గౌడ్, గుజ్జుల బాబురావు, కల్లెపు రమేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించిన ఎమ్మార్పీఎస్

నర్సంపేట టౌన్, జనవరి 05 : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ నర్సంపేటలోని బీజేపీ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ముట్టడించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కల్లెపెల్లి ప్రణయ్‌దీప్, రాష్ట్ర కార్యదర్శి తడుగుల విజయ్, జిల్లా ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలన్నారు. కార్యక్రమంలో కట్ల రాజశేఖర్, మైసి శోభన్‌బాబు, మాదాసి బాబు, సతీష్, సాంబయ్య, ప్రభాకర్, రమేష్, చందు, అనిల్, అనూష, అపర్ణ పాల్గొన్నారు.

నెక్కొండలో...

నెక్కొండ, డిసెంబర్05 :ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కోలికపోస వెంకటేశ్వర్‌రావుమాదిగ ఆధ్వర్యంలో నెక్కొండలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దళితులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఈదునూరి కవిత, కందిక వెంకటలక్ష్మి, యాకయ్య, వీరస్వామి, రమేశ్, రవి, శ్రీనివాస్, వెంకటమ్మ పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

'నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వాలి'

నెక్కొండ, డిసెంబర్ 05 : రాష్ట్ర యువతకు ఉద్యోగాలను కల్పించకుండా వారి సంక్షేమాన్ని కేసీఆర్ ప్రభుత్వం గాలికి వదలేసిందని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యుడు కన్నం వెంకన్న ఆరోపించారు. శుక్రవారం నెక్కొండలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల ఆశలను అడియాసలు చేశాడన్నారు. ప్రభుత్వం రైతు వ్యతిరేఖ విధానాలకు పాల్పడుతోందన్నారు. అందుకు రైతులకు ఆత్మహత్యలే నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో కాయితోజు రాంబ్రహ్మం, జల్లి బుచ్చయ్య, మధు, ఉప్పలయ్య, వెంకన్న, కొమ్మాలు, సాంబయ్య, యాదగిరి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు 'రేవూరి' పరామర్శ

ఖానాపురం, జనవరి5: మండలంలో ఇటీవల మృతి చెందిన బాధత కుటుంబాలను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ధర్మరావుపేటకు చెందిన గట్ల సదానందం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన కుడికాల చంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట టీఎస్ఎన్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ నాయక్, టీడీపీ మండల అధ్యక్షుడు తూనం స్వామి, కొత్త సురేష్, పగడాల రాంనర్సింహారెడ్డి, అటిక కుమారస్వామి, ఎర్రబెల్లి దిలీప్‌రావు, అనుముల వెంకట్‌రెడ్డి, జల్లి మధు ఉన్నారు.

వ్యవసాయ మార్కెట్ ఎదుట న్యూడెమోక్రసీ ధర్నా

నర్సంపేట టౌన్, జనవరి 05: అడ్తివ్యాపారుల దోపిడీ, జీరో దందాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శుక్రవారం వ్యవసాయ మార్కెట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి లావుడ్య రాజు మాట్లాడుతూ నెల రోజుల నుంచి మార్కెట్‌లో అడ్తివ్యాపారుల దోపిడీ, జీరో దందా, మార్కెట్ సమస్యలపై న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తుండగా మార్కెట్ కార్యదర్శి శుక్రవారం చర్చలు జరుపుతామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. దీంతో మార్కెట్ ఎదుట ధర్నా చేపట్టాల్సి వచ్చిందన్నారు. మార్కెట్‌లో అడ్తిదారులు, అధికారులు కుమ్మక్కై కమీషన్ దందా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నదని ఆరోపించారు. మార్కెట్‌లో దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. మాడఅశోక్, నర్సింహస్వామి, అడ్డూరి రాజు, వీరన్న, పాణి, సారంగం, లింగన్న, ప్రదీప్, సురేష్, వెంకన్న పాల్గొన్నారు.


మార్కెట్ ఎదుట ఆందోళన చేస్తున్న న్యూడెమోక్రసీ కార్యకర్తలు

పరకాల

యోగాతో ఆరోగ్యం

పరకాల, జనవరి 05: యోగా చేయడంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పరకాల ఏసీపీ వైవీఎస్ సుధీంద్ర అన్నారు. స్థానిక శ్రీహర్ష జూనియర్ కళాశాల విద్యార్థులచే యోగాపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మానసిక, శారీరక రుగ్మతలను దూరం చేయడానికి యోగా ఉపయోగపడుతుందన్నారు. యోగా టీచర్ రఘుపతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఇంటర్వ్యూ



రైతులకు పంట రుణాలు మంజూరు

పీఏసీఎస్ ఛైర్మన్, గట్ల భగవాన్‌రెడ్డి

ప్రశ్న: పీఏసీఎస్ పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి, ఎంత మంది రైతులు సభ్యత్వం కలిగి ఉన్నారు ?

జవాబు: పీఏసీఎస్ పరిధిలో మొత్తం 18 గ్రామాలున్నాయి. 3160మంది రైతులు సభ్యత్వం కలిగి ఉన్నారు.

ప్రశ్న: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) ద్వారా రైతులకు ఎలాంటి సేవలు అందిస్తున్నారు ?

జ: పీఏసీఎస్ ద్వారా రైతులకు ఖరీఫ్, రబీ పంట రుణాలు, వరి విత్తనం, మొక్కజొన్న విత్తన సంచులు అందిస్తున్నాం.

ప్రశ్న: ఇంకా సంఘం ద్వారా ఎలాంటి సేవలు అందిస్తున్నారు ?

జ: ఆయా పంట కాలాలకు అనుగుణంగా ధాన్యం, మొక్కజొన్నలను రైతుల వద్ద కొనుగోలు చేసి, మార్కెట్‌కు తరలిస్తున్నాం.

ప్రశ్న:రబీ కోసం ఎంత మంది రైతులు రుణం కోసం దర ఖాస్తు చేసుకున్నారు ?

జ: సంఘంలోని 153మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. రూ. 2.30 కోట్ల రుణ పంపిణీ కోసం ప్రతిపాదనలు పంపించాం.

ప్రశ్న:రైతులకు మీరిచ్చే సూచనలు ఏమిటి ?

జ: రైతులు రబీ పంట కాలానికి మంజూరైన రుణాలను తగిన ధ్రువ పత్రాలను చూపించి, వెంటనే తీసుకెళ్లాలి.


- దామెర

మీ సేవలో విలేకరులు

పరకాల:	9100113165
పరకాలరూరల్:	9059784060
దామెర:	9949875564
శాయంపేట:	9948655303
ఆత్మకూర్:	8790003865
గీసుకొండ:	9849828443
సంగెం:	9866648806

-దామెర

మార్కెట్ ధరలు



టమోటా	రూ.10
వంకాయలు	రూ.40
పచ్చిమిర్చి	రూ.40
బెండకాయలు	రూ.40
బీరకాయలు	రూ.80
బీట్‌రూట్	రూ.50
క్యారెట్	రూ.40
ఆలుగడ్డ	రూ.40
దొండకాయ	రూ.40
క్యాబేజి	రూ.30
ఉల్లిగడ్డ	రూ.30
కొత్తిమీర	రూ.10
సోరకాయ	రూ.20
క్యాప్సికమ్	రూ.60
దోసకాయ	రూ.30
కాకరకాయ	రూ.50

- దామెర

జాతరను అభివృద్ధి చేస్తున్న ఘనత ఎమ్మెల్యేదే..

» కనుమరుగవుతున్న ప్రతిపక్షాలు » జాతరను పరిశీలించకుండా విమర్శించడం తగదు » సర్పంచుల ఫొరం జిల్లా నేత కుమార స్వామి

ఆత్మకూరు, జనవరి 5: అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతరను రాష్ట్రానికే రెండవ ఆదర్శ జాతరగా అభివృద్ధి చేస్తున్న ఘనత పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికే దక్కుతుందని సర్పంచ్‌ల ఫోరం జిల్లా నాయకులు కూస కుమారస్వామి, జిల్లా మాజీ టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బొల్లబోయిన రవియాదవ్‌లు అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాగంణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జాతరకు 40 లక్షల మంది వస్తారని వారికి కావలసిన ఏర్పాట్లు అన్ని శాఖల అధికారులతో చేయిస్తున్నారని వారు అన్నారు. రూ.23 లక్షలతో బోరింగ్‌లు, వాటర్ ట్యాబ్స్, మరమ్మతుల పనులను చేయిస్తున్నారు. రూ.10లక్షలతో నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయిస్తున్నే ట్రాఫిక్ సమస్య ఉండకుండా చూసేందుకు రూ.16 కోట్లలతో అక్కంపేట నుంచి జాతర వరకు డబుల్ సిమెంట్ రోడ్డు పనులను వేగవంతంగా చేయిస్తున్నా.. జాతరను కనీసం పరిశీలించని బీజేపీ నాయకులు విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలోనే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కనీసం ఉనికి లేకుండా పోతున్నాయని అయన జోస్యం చెప్పారు. పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేస్తున్న అభివృద్ధికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు నామినేషన్ వేసేందుకు కార్యకర్తలు దొరుకకుండా పోతారని అయన అన్నారు. సమ్మక్క జన్మస్థానమైన అగ్రంపహాడ్ జాతరను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు చుట్టు స్థలాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఎంతో వైభవంగా జాతరను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్ని శాఖల అధికారులను ఏకం చేసి విజయవంతంగా నిర్వహించి తీరుతామన్నారు.



మాట్లాడుతున్న సర్పంచుల ఫోరం జిల్లా నాయకులు కూస కుమారస్వామి

ఈ సమావేశంలో జిల్లా టీఆర్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి బొల్లబోయిన రవియాదవ్, ముల్కనూరు శ్రీనివాస్, రాయరాకుల చంద్రమౌళి, రాయరాలకు సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసిన ఏసీపీ



పోలీసుల కిట్లను పరిశీలిస్తున్న ఏసీపీ సుధీంద్ర

పరకాల, జనవరి 05: పరకాల పోలీసు స్టేషన్‌ను ఏపీపీ వైవీఎస్ సుధీంద్ర తనిఖీ చేశారు. ప్రతీ సంవత్సరం ఠాణాలను తనిఖీ చేసేక్రమంలో భాగంగానే శుక్రవారం ఈ తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా కానిస్టేబుల్‌ల కిట్లు పరిశీలించారు.

అదేవిధంగా పోలీ సుస్టేషన్ రికార్డులను పరిశీలించారు. 2017కు సంబంధించిన క్రైం వివరాలు, ఛేదించిన మిగిలి పోయిన కేసుల వివరాలను అడిగి తెలు సుకు న్నారు. అనంతరం సీఐ, ఎస్సైలతోపాటు సిబ్బం దికి పలు సూచనలు చేశారు. ఈ కార్య క్రమం లో సీఐ జానీ నర్సింహులు, ఎస్సైలు శ్రీకాం త్‌రెడ్డి, సర్వర్, రవీందర్ ఉన్నారు.

చెత్తఏరుకునే వారికి ఐడీకార్డుల పంపిణీ

పరకాల, జనవరి 05: పరకాల నగరపంచాయతీ పరిధిలో చెత్త ఏరుకునేవారిని గుర్తించి వారికి ఐడీ కార్డులను శుక్రవారం నగరపంచాయతీ కమిషనర్ ఇసంపెల్లి జోనా చేతులమీదుగా పంపిణీ చేశారు. పట్టణంలో ఐదుగురు చెత్త ఏరుకునే వారిగా గుర్తించామని, వారికి ఐడీకార్డులతో ప్రభుత్వం అందించే పథకాలను వర్తింపజేయడంలో ప్రాధాన్యత కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పట్టణానికి చెందిన నామాని కుమారస్వామికి ఐడీకార్డులను అందించారు. కార్యక్రమంలో ఏఈలు గౌతమి, బాలకృష్ణ, స్వచ్ఛభారత్ అధికారి వెంకట్‌రెడ్డి ఉన్నారు.



ఐడీకార్డులను అందజేస్తున్న కమిషనర్ జోనా

శాయంపేటలో నేడు స్పీకర్ పర్యటన

శాయంపేట, జనవరి 05: నేడు శాయంపేట మండలంలో స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి పర్యటించనున్నట్లు టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోతు రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గట్లకానిపర్తిలో వాటర్ ప్లాంట్, నర్సింహులపల్లెలో సీసీ రోడ్లు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

మైనారిటీ విద్యార్థులకు ప్రతిభ పరీక్ష

పరకాల, జనవరి 05: పేద మైనారిటీకి చెందిన పదో తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్ష నిర్వహించనున్నట్లు హైదరాబాద్ జకాత్ చారిటబుల్ ట్రస్టు జిల్లా ఇన్‌చార్జి ఎండి.అబ్దుల్ సత్తార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ రెసిడెన్షియల్ కళాశాలలో విద్యార్థులకు గణితం, సైన్స్, ఇంగ్లీష్‌లలో ఆబ్జెక్టు పద్ధతిన ప్రతిభా పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న వారు జనవరి 28వ తేదీన సుఫా హై స్కూల్ వరంగల్, బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ ములుగులో పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 4న మహబూబాబాద్, జనగామలలో కూడా పరీక్ష ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

మహాసభల కరపత్రం ఆవిష్కరణ

పరకాల, జనవరి 05: అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (ఏఐఎఫ్‌డీవై) మహాసభల కరపత్రాన్ని శుక్రవారం స్థానిక అమరధామంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం సీపీఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి హాజరై మాట్లాడుతూ జనవరి 7న గీసుకొండ మండల కేంద్రంలో మహాసభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దీనికి పెద్ద ఎత్తున యువతీ యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని కూడా అమలుచేయడంలేదన్నారు. కార్య క్రమంలో మండల కార్యదర్శి తక్కళ్లపల్లి బాబురావు, నాయకులు మహేశ్వరం రవీందర్, జానీ, నూరొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు

పరకాల, జనవరి 05: పరకాల నగరపంచాయతీకి సమకూరే ఆదాయం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు తదితర అంశాలపై శుక్రవారం నగరపంచాయితీ కమిషనర్‌కు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తును అంబేద్కర్ సేవా సమితి పరకాల అధ్యక్షుడు బొచ్చు చిన్నికృష్ణ అందించారు. కూరగాయల మార్కెట్, పశువుల, గొర్రెల సంత, వివిధ వ్యాపారస్తుల నుండి లైసెన్సుల ద్వారా వచ్చిన ఆదాయం, డిష్ పర్మిషన్లు, వాటర్‌ప్లాంట్ల పర్మిషన్లు, వాటి ఆదాయం, గృహ నిర్మాణాల అనుమతులు, వాటి ద్వారా వచ్చిన ఆదాయం, పనిచేసే ఉద్యోగులు, కాంట్రాక్టు సిబ్బంది,వారి హోదా, సెల్‌ఫోన్ నెంబర్లను తెలపాల్సిందిగా చిన్నికృష్ణ ఆ దరఖాస్తులో పేర్కొన్నారు.

మండలంలో ఎక్సైజ్ దాడులు

గీసుగొండ, జనవరి 5: మండలంలోని పలు గ్రామాల్లో పరకాల ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. శుక్రవారం మండలంలోని మచ్చాపురం, విశ్వనాథపురం తండా, కొమ్మాల తండా, కొత్తతండా, మాన్సింగ్ తండా, మంగల్‌తండా, నందనాయక్ తండాల్లో గుడుంబా దాడులను నిర్వహిం చినట్లు పర కాల ఎక్సైజ్ సీఐ జగన్నాథారావు తెలిపారు. మండలంలో గుడుంబా నియంత్రణ కోసం అన్ని రాజకీయ పక్షాల సహాయ సహకారాలను ఆశిస్తున్నట్లు తెలిపారు. బెల్లం అమ్మకాలను నిరోధించేందుకు గ్రామాల్లో యువత పాటుపడాలని చెప్పారు. ఇందులో భాగంగా నందనాయక్ తండాలో 100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారుల తెలిపారు. అదే విధంగా మండలంలోని పలు మద్యం షాపులపై తనిఖీలు నిర్వహించి ఎమ్మార్పీ ధరలకే మద్యాన్ని విక్రయించాలని సూచించినట్లు తెలిపారు. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్సైజ్ ఎస్సై రఘు, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణా చారి, కానిస్టేబుల్ రమేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

'వేసవిలో తాగునీటి ఎద్దడిలేకుండా చూస్తాం'

పరకాల, జనవరి 05: రాబోయే వేసవిలో పరకాల పట్టణానికి తాగునీటి ఎద్దడి లేకుండా చూస్తామని నగరపంచాయతీ కమిషనర్ ఇసంపెల్లి జోనా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా చలివాగు, పరకాల పెద్ద చెరువును శుక్రవారం పరిశీలించారు. రైతులు తమ వ్యవసాయ పంటల కోసం చలివాగు, పెద్ద చెరువుకు సంబంధించిన నీటిని వినియోగించ వద్దని పేర్కొన్నారు. రైతులు ప్రజా అవసరాన్ని గ్రహించి నగరపంచాయతీకి సహకరించాలని కోరారు.

రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా జైపాల్‌రెడ్డి


అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి

నల్లబెల్లి, జనవరి5: రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా మల్లాడి జైపాల్‌రెడ్డి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉమ్మడి జిలాల్ల అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కమిటీ ఎన్నికల్లో అధ్యక్షుడితో పాటు ఉపాధ్యక్షులుగా చార్ల శివారెడ్డి, మొరాల లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఇట్టె కృష్ణారెడ్డి, కోషాధికారిగా పరుపాటి రవీందర్‌రెడ్డి మరో 12 మంది సభ్యులు, ముగ్గురు సలహాదారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నారక్కపేటలో 'పెద్ది' పల్లెనిద్ర

నల్లబెల్లి, జనవరి 05 : మండలంలోని నారక్కపేటలో పల్లెప్రగతిలో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం రాత్రి కారుపూరి శ్రీనివాస్ ఇంట్లో నిద్ర చేశారు. శనివారం ఉదయం నారక్కపేట, బజ్జితండా, గుల్లపాడు, మామిండ్లవీరయ్యపల్లె, పంతులుపల్లె, నాగరాజుపల్లె, రుద్రగూడెం గ్రామాల్లో పల్లె ప్రగతి కొనసాగనుంది.

రేపు చెన్నారావుపేటలో పల్లెప్రగతి

చెన్నారావుపేట జనవరి 5: మండల కేంద్రంలో 7న పల్లె ప్రగతి 3 విడత కార్యక్రమాన్ని పెద్ది సుదర్శన్‌రెడ్డి నిర్వహించనున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంది కృష్ణారెడ్డి శుక్రవారం తెలిపారు. మండల కేంద్రంలో విలేకరుతో ఆయన మాట్లాడుతూ శనివారం రాత్రి చెన్నారావుపేటలో నిద్ర చేసిన అనంతరం జోజిపేట, నెంబర్‌వన్ కాలనీ, ఈర్యతండా, పాతమగ్డుంపురం, చెన్నారావుపేట గ్రామాల్లో పల్లె ప్రగతి చేపట్టనున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు తరలిరావలని కోరారు.

సైడ్ కాల్వలను శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు


లింగగిరిలో సైడ్ కాల్వలను శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

చెన్నారావుపేట జనవరి5 : మండలంలోని లింగగిరిలో సిద్ధార్థ డిగ్రీ, పీజీ విద్యార్థులు వారం రోజులుగా నిర్వహించనున్న జాతీయ సేవా పథకంలో భాగంగా 3వ రోజు శుక్రవారం సైడ్ కాల్వలను శుభ్రం చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ జక్క అశోక్ మాట్లాడుతూ గ్రామాల్లో విద్యార్థులు సామాజిక కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. విద్యార్థులు పేదవారికి 15 మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో సేవా భావం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాంరెడ్డి, సర్పంచ్ గణేష్, ప్రోగ్రాం అధికారి రాజేష్, అధ్యాపకులు నిజామొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

మండలంలోని మగ్దుంపురంలో జాతీయ సేవా పథకంలో భాగంగా డిగ్రీ, పీజీ విద్యార్థులు అగ్నిప్రమాదాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. నర్సంపేట ఎస్ఎఫ్‌వో రాంరెడ్డి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే మరుగుదొడ్ల నిర్మాణాల కోసం గుంతలను తవ్వారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ అశోక్, రవికుమార్, సాయికుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

'చైల్డ్‌లైన్ 1098సేవలను ప్రజలు వినియోగించుకోవాలి'

నర్సంపేట, జనవరి 05 : చైల్డ్‌లైన్ 1098 హెల్ప్‌లైన్ నెంబర్ సేవలను నర్సంపేట డివిజన్‌లోని ప్రజలు వినియోగించుకొని బాలల అభివృద్ధికి వారి సమస్యల పరిష్కారానికి తోడ్పాటునందించాలని చైల్డ్‌లైన్ నర్సంపేట డివిజన్ వలంటీర్ బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. నర్సంపేటలోని వల్లభ్‌నగర్‌లోని మినీ స్టేడియంలో శుక్రవారం సిటిజన్ జిమ్ సెంటర్ యువకులకు చైల్డ్‌లైన్ 1098 నెంబర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. బాలకార్మికుల వ్యవస్థ నిర్మూలనకు, బాల్య వివాహాలు అరికట్టేందుకు యువకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ జిమ్ సెంటర్ సభ్యులు ఎర్రబోయిన కిషన్, చుక్క అనిల్, అంబటి వంశీ, భానోతు దస్రూ, ప్రసాద్, గట్టు కార్తీక్, అబ్బరబోయిన రాజు, దయాకర్, పాల్గొన్నారు.


చైల్డ్‌లైన్ 1098కరపత్రాలను ఆవిష్కరిస్తున్న యువకులు

డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి పంట సాగు


పోలారం గ్రామ శివారులో వరి పంట సాగు చేస్తున్న అధికారులు

దుగ్గొండి, జనవరి5: మండలంలోని పోలారం గ్రామ శివారులోని రైతు పూరెల్లు మల్లయ్య వ్యవసాయ భూమిలో శుక్రవారం వ్యవసాయ అధికారి దయాకర్ సమక్షంలో డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి పంట (వడ్ల)ను విత్తడం జరిగింది. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ డ్రమ్ సీడర్ పద్ధతి సాగు వలన ఖర్చులు తగ్గించడం జరుగుతుందన్నారు. రబీవరి పంట సాగుకు ఈపద్ధతి అనుకూలంగా ఉంటుందన్నారు. నీటి వినియోగం తక్కుగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఏఈవోలు, కిశోర్‌కుమార్, ఊర్మిళ, విశ్వప్రశాంతి, రైతులు పాల్గొన్నారు.

బాధిత రైతు కుటుంబాలకు బీమా పరిహారం పంపిణీ


నాచినపల్లిలో బీమా చెక్కులను అందజేస్తున్న సొసైటీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి

దుగ్గొండి,జనవరి 5: మండలంలోని నాచినపల్లి రైతు సహకార పరపతి సంఘంలో సభ్యులుగా ఉండి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఇద్దరు రైతుల కుటుంబాలకు శుక్రవారం రూ.లక్ష రూపాయల చొప్పున ప్రమాద బీమా పరిహారం చెక్కులను చైర్మన్ గుడిపల్లి జనార్ధన్‌రెడ్డి పంపిణీ చేశారు. మండలంలోని తొగర్రాయికి చెందిన రైతులు పల్నాటి సుధాకర్ రోడ్డు ప్రమాదంలో, యార మహేందర్ వ్యవసాయ బావిలో పడి మృతి చెందగా వారికి ప్రమాద బీమా పరిహారం మంజూరు కాగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గోసంగి ప్రభాకర్, డైరెక్టర్లు నరహరి భాస్కర్‌రెడ్డి, మోడెం రాజమౌళి, శ్రీరామోజు ప్రభాకర్, జాకీ, బీరం రమప్రభాకర్. రాజన్న, సీఈవో రాజయ్య పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలనపై వ్యాస రచన పోటీలు

నర్సంపేట టౌన్, జనవరి 05 : నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వరంగల్ లయన్స్‌క్లబ్ స్పోర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన అనే అంశంపై శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో కనబర్చిన విద్యార్థులకు వరంగల్ లయన్స్‌క్లబ్ స్పోర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ స్పోర్ట్స్ యూనిట్ జిల్లా చైర్మన్ సుబ్రమణ్యం, కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకించాలి'

నర్సంపేట, జనవరి 05 : ప్రభుత్వం అవలంభిస్తున్న నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా యువకులు ఉద్యమించాలని నర్సంపేట మండల కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పిలుపునిచ్చారు. నర్సంపేటలోని పార్టీ కార్యాలయంలో కర్నె సాంబయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించిందన్నారు. 7న గీసుకొండలో ఏఐఎఫ్‌డీవై జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో లక్ష్మీనారాయణ, మోతిలాల్, మల్లయ్య, రమేష్, సురేందర్, సదానందం, చంద్రమౌళి పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్‌ను తనిఖీ చేసిన మెట్రాలజీ అధికారులు

నెక్కొండ, జనవరి5: నెక్కొండలోని దుర్గ ఫిల్లింగ్ స్టేషన్(పెట్రోల్ బంక్)ను శుక్రవారం రాత్రి రీజనల్ డిప్యూటీ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ అధికారి బలరాం ఆకస్మిక తనిఖీ చేశారు. బంక్‌లోని శాంపిళ్లను ఆయన పరిశీలించారు. అలాగే పెట్రోల్ తూకంలో హెచ్చు తగ్గులను కొలతల ఆధారంగా ఆయన తనిఖీ చేశారు. బంక్‌లో ఎలాంటి అవకతవకలు జరిగినట్లు తేలలేదన్నారు. పెట్రోల్ బంక్‌లో జరిగే మోసాలను అరికట్టేందుకు వినియోగదారులు 9490165632, 9490165619 సెల్ నెంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. తనిఖీలో జిల్లా అధికారి రాజేశ్వర్, ఎస్సై నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

వార్తలు

మద్దిమేడారంలో బోరు బావుల శుద్ధీకరణ


మద్దిమేడారంలో బోరు బావి శుద్ధీకరణ

నల్లబెల్లి, జనవరి5: మండలంలోని రుద్రగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని మద్ది మేడారం శ్రీసమ్మక్క- సారలమ్మ జాతరలో భక్తులకు తాగునీటి వనరులు కల్పించే బోరు బావుల శుద్ధీకరణ పనులను గ్రామ పంచాయతీ సర్పంచ్ నూనావత్ మంగ్యానాయక్, జాతర చైర్మన్ చిట్యాల సీతారాంరెడ్డి శుక్రవారం చేపట్టారు.

టీఆర్ఎస్‌లో చేరికలు


టీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

నల్లబెలి, జనవరి5 : మండలంలోని మామిండ్లవీరయ్యపల్లెలో టీడీపీ గ్రామ పంచాయతీ వార్డు సభ్యురాలు ముస్కు రమ, యుగేందర్ తమ అనుచరులతో కలిసి శుక్రవారం టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మామిండ్ల పెద్దమోహన్ రెడ్డి, గందె శ్రీనివాస్, అనంతరెడ్డి, గోవర్ధన్, బాబు, రవి, ఉపేందర్, నాగరాజ్, అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణ నియోజకవర్గ అధ్యక్షుడి ఎన్నిక


అధ్యక్షుడు రాజు

నర్సంపేట టౌన్, జవవరి 05 : వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కామిశెట్టి రాజును నియమిస్తూ సంస్థ అధ్యక్షుడు వనప్రేమి గోకారామస్వామి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా, రాష్ట్ర బాధ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అయ్యప్పస్వామి పటంపూజ

వర్ధన్నపేట, జనవరి 5 : మండలంలోని ఇల్లంద శివారులో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే సోదరుడు కొండేటి సత్యం నూతనంగా నిర్మించిన ఆయన స్వగృహంలో అయ్యప్పస్వామి పటంపూజ వేదమంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. పటంపూజ అనంతరం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములకు భిక్ష అందించారు.


పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీధర్

రేపు గవిచర్లలో ఉచిత వైద్య శిబిరం

సంగెం, జనవరి5: మండలంలోని గవిచర్లలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సఫల్ భారత్ ఫౌండేషన్ ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. ఫౌండేషన్ ప్రతినిధి పారుపెల్లి కిశోర్ మాట్లాడుతూ సామాజిక సేవా సంస్థ ద్వారా గ్రామీణ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో వైద్యాధికారిణి కందకట్ల రోహిణి నేతృత్వంలో స్థానిక పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. పాట్నా హైకోర్టు మాజీ జడ్జి లింగాల నర్సింహారెడ్డి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. గవిచర్లతో పాటు మండల ప్రజలు బీపీ, షుగర్, స్త్రీల సమస్యలు, నేత్ర పరీక్షలతో పాటు పలు రోగాలకు చెందిన వైద్య పరీక్షలను ఉచితంగా అందిస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

బకాయిలు చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలి

ఐవోబీ మేనేజర్ చలం ప్రసాద్‌గౌడ్

రాయపర్తి, జనవరి 5 : బ్యాంకు ఖాతాదారులు బ్యాంకులో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని ల్యాబర్తి ఐవోబీ మేనేజర్ చలం ప్రసాద్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెర్కవేడులో బ్యాంకు ఖాతాదారులకు ఏటీఎం కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొండి బకాయిదారులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను చెల్లిస్తే ఇంకా మరిన్ని ప్రభుత్వ సబ్సిడీతో రుణాలు పొందవచ్చన్నారు. తీసుకున్న రుణాలు చెల్లించకపోవడంతో మరికొంత మంది ఖాతాదారులకు ఇబ్బందులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించడంలో, మహిళలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకు సిద్ధంగా ఉందని, రైతులు కూడా రుణాలను చెల్లించి వడ్డీ రాయితీలను పొందాలన్నారు. కార్యక్రమంలో సీఏలు బొమ్మెర రమాదేవి, అలివేలు మంగమ్మ, గడ్డం సధ్యారాణి, బండి కుమార్, వీరస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


పెర్కవేడులో ఏటీఎం కార్డులను అందిస్తున్న ఐవోబీ మేనేజర్ ప్రసాద్

ఇంటర్వ్యూ

వేలిముద్ర పడితేనే ఎరువులు


రాంనర్సయ్య, ఏవో, వర్ధన్నపేట

ప్ర : మండలంలో ఎన్ని ఎరువుల దుకాణాలు ఉన్నాయి ?

జ : మండలంలో 15 ఎరువుల దుకాణాలు ఉన్నాయి.

ప్ర: ఎరువులు ఏవిధంగా సరఫరా చేస్తున్నారు.

జ : ఈపాస్ యంత్రం ద్వారా వేలిముద్రలు తీసుకొని ఎరువులు అందిస్తున్నాం.

ప్ర: రబీలో భూసార పరీక్షలు నిర్వహిస్తున్నారా ?

జ: రబీలో భూసార పరీక్షలు నిర్వహిస్తున్నాం.

ప్ర: రైతులకు పంటలసాగులో ఏమైన శిక్షణ ఇస్తున్నారా ?

జ: రైతు చైతన్య సదస్సులు నిర్వహించి పంటల సాగుపై, తెగుళ్ల నివారణపై అవగాహన కల్పిస్తున్నాం.

- వర్ధన్నపేట

'రేషన్ బియ్యం అమ్మినా, కొనుగోలు చేసినా చర్యలు'

రాయపర్తి, జనవరి 5 : రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసినా, అమ్మినా వారిపై చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లయిస్ డీటీ జగన్మోహన్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని పెర్కవేడులో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రేషన్ బియ్యం అక్రమ రవాణాను ప్రోత్సహించవద్దన్నారు. కొంతమంది దళారులు బియ్యాన్ని తీసుకెళ్తున్నారని, వారిపై క్రిమినల్ చర్యలకు పోలీసులకు సిఫారసు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నరేందర్‌రావు, సత్తయ్య, వీరస్వామి, కుమార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు సహకరించాలి : తహసీల్దార్

సంగెం, జనవరి5 : మండలంలో 18 ఏళ్ల నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు పొందేందుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని తహసీల్దార్ సత్యనారాయణ కోరారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో పలు పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాను అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచామని ఇందులో తప్పొప్పులు ఉన్నట్లైతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కందకట్ల నరహరి, మునుకుంట్ల కోటేశ్వర్‌రావు, కోడూరి శ్రీనివాసరావు, మొలుగూరి శ్రీనివాస్, డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

రాయపర్తి, జనవరి 5 : మండలకేంద్రంలో శుక్రవారం పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వట్నాల సత్యనారాయణ ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీఆర్టీయూ ఉపాధ్యాయులు విద్యార్థుల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఆకుల నరేందర్‌రావు, పున్నం అంజయ్య, సదానందం, తోటకూరి రాజు, తాళ్లపెల్లి రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిపై అవగాహన సదస్సు

సంగెం, జనవరి 5: మండలంలోని కుంటపల్లిలో శుక్రవారం గ్రామాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సభ్యులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎలుకుర్తి హవేలి సర్పంచ్ బీమగాని సౌజన్య మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తింపు పొందడానికి ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రౌతు లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి రజిత, పలువురు పాల్గొన్నారు.

హలో.. హలో..



వర్ధన్నపేట వ్యవసాయ అధికారుల ఫోన్‌నెంబర్లు

ఆదిరెడ్డి, ఏడీఏ, వర్ధన్నపేట 7288894781

రాంనర్సయ్య, ఏవో, వర్ధన్నపేట 7288894720

రాజన్న, ఏఈవో, వర్ధన్నపేట 7542170466

సలాఉద్దీన్, ఏఈవో, నల్లబెల్లి 9951369303

కావ్య, ఏఈవో, ఇల్లంద 7995590553

కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

పర్వతగిరి, జనవరి 05: కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలో క్యాలెండర్‌ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బక్క జడ్సన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా యూత్‌కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కందికట్ల అనిల్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుల్లూరి దిలీప్, జిల్లామైనారిటీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎస్‌కె.సలీమ్, ఎస్సీసెల్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు కుమారస్వామి, యూత్‌కాంగ్రెస్ నాయకులు రంజిత్, అఖిల్, రాజేష్, విష్ణు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో

పర్వతగిరి, జనవరి 05: పర్వతగిరి ఎంపీడీవోగా చక్రాల సంతోష్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలోని ఎంపీడీవో రమాదేవి బదిలీపై వెళ్లడంతో ఏటూరునాగారం ఎంపీడీవో కృష్ణయ్య డిప్యూటేషన్‌పై విధులు నిర్వహించారు. ఈక్రమంలో 2011 నోటిఫికేషన్‌లో పరీక్షలు రాసిన సంతోష్‌కుమార్ ఇటీవల ఫలితాలు వెల్లడి కావడంతో పర్వతగిరికి పోస్టింగు ఇచ్చారు. మొదటి పోస్టింగు ఇక్కడే కావడంతో శుక్రవారం కృష్ణయ్య నుంచి బాధ్యతలను స్వీకరించారు.


విధుల్లో సంతోష్‌కుమార్

ఎంపీడీవోను కలిసిన పీఆర్‌టీయూ నాయకులు

పర్వతగిరి, జనవరి 05: ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన సంతోష్‌కుమార్‌ను శుక్రవారం పీఆర్‌టీయూ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మొదటిపోస్టింగ్ కావడంతో ఉత్తమ సేవలు అందించి మండలవాసుల ప్రశంసలు పొందాలని ఆకాంక్షించారు. పలు పాఠశాలల్లోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వారిలో మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వెంకటేశ్వర్లు, సుజాత, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీహరి, వంశీమోహన్, చైతన్య, యాకూబ్‌పాషా ఉన్నారు.

'దర్గా సిబ్బంది వేతన పెంపునకు సిఫారసు'

పర్వతగిరి, జనవరి 05: అన్నారం షరీఫ్ దర్గా సిబ్బంది వేతన పెంపుకు సిఫారసు చేస్తానని వక్ఫ్‌బోర్డు జిల్లా ఇన్‌స్పెక్టర్ నసీరుద్దీన్, ప్రొటెక్షన్ కమిటీ మెంబర్ జమీలుద్దీన్ అన్నారు. శుక్రవారం దర్గా పరిసరాలను వారు పరిశీలించిన అనంతరం వక్ఫ్‌బోర్డు సిబ్బందితో మాట్లాడారు. దర్గాలో పనిచేస్తున్న తమ వేతనాలను పెంచాలని సిబ్బంది కోరారు. దీంతో వారు చిన్నజిల్లాలు కావడంతో వేతనాల పెంపులో ఆలస్యమైందని, వక్ఫ్‌బోర్డు చైర్మన్, కలెక్టర్‌కి సిఫారసు చేస్తామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ముంతాజ్, సిబ్బంది దర్గయ్య, యాకయ్య, పర్వీనా తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

వర్ధన్నపేట, జనవరి 5 : గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఈనెల 13 వరకు గ్రామాల్లో వేయనున్నట్లు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట పశువైద్యాధికారి సారంగపాణి తెలిపారు. గాలికుంటు వ్యాధి సోకకుండా ఉంటుందని రైతులు గ్రహించి ప్రభుత్వం అందించే వ్యాధి నిరోధక టీకాలను వేయించుకుని వ్యాధుల నుండి మూగజీవాలను కాపాలని కోరారు.

పబ్లిక్ వాయిస్

చెక్‌డ్యాంలకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలి


బరిగెల బాస్కర్, రైతు, వర్ధన్నపేట

మండలంలోని ఆకేరువాగుపై ఉన్న ఇల్లంద, వర్ధన్నపేట చెక్‌డ్యాంలకు శాశ్వత మరమ్మతులను చేపట్టి భూగర్భ జలాలు పెంపునకు కృషి చేయాలి. దీంతో వ్యవసాయానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు సమస్య తీరుతుంది.

- వర్ధన్నపేట

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తా

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి

రాయపర్తి, జనవరి 5 : ప్రజలు 2019 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ముందుకు వచ్చి, పాలకుర్తి నియోజకవర్గంలో జెండా ఎగరేలా చేయాలని పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని తిర్మలాయపెల్లిలో శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో తిరిగి ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చినప్పుడే పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ముద్దరబోయిన వెంకటేశ్వర్లు, ఈసునుగు రత్నాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఎల్లయ్య, కల్పన, యాదగిరి, మల్లయ్య, రాజు, ఖాజామియా పాల్గొన్నారు.


తిర్మలాయపెల్లిలో ప్రజలతో మాట్లాడుతున్న జంగా రాఘవరెడ్డి

బీజేపీ మండల అధ్యక్షుడికి ఎమ్మార్పీఎస్ వినతి

వర్ధన్నపేట, జనవరి 5 : బీజేపీ మండల అధ్యక్షుడు జడ సతీష్‌కు ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించేవిధంగా సహకరించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దుబ్బ యాకయ్య, మండల ఇన్‌చార్జి ఈరెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో సామేలు, మహేష్, శ్రీధర్‌బాబు, రమేష్, కృష్ణమూర్తి, చంద్రయ్య, సంజీవ, భాస్కర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధి కృషి చేస్తా

సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి



పల్లెప్రగతి కార్యక్రమంలో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, జనవరి 5 : నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో వెనుకబడిన పల్లెలు, గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తానని సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. రెండో వారం పల్లె ప్రగతి ముగింపు కార్యక్రమం మండలంలోని రాజుపేట, ముత్తోజిపేట, ఇటుకాలపల్లి గ్రామాలలో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం రాత్రి వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటుకాలపల్లిలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ప్రభుత్వ విప్ బోడకుంట్ల వెంకటేశ్వర్లు, కూడ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, నాగుర్లవెంకటేశ్వర్లు, పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. డప్పు చప్పుళ్ల మహిళల కోలాట నృత్యాలు, బతుకమ్మ బోనాలతో మహిళలు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం గ్రామపంచాయతీ పరిధి గ్రామాలకు అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా ఆయా గ్రామాల్లో నెలకొన్న అత్యవసర సమస్యలను పరిష్కరించడానికి అక్కడికక్కడే నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన సమస్యలను గుర్తించి వాటిని వచ్చే ఏడాది లోపు నిధులు కేటాయించి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఇటుకాలపల్లి సర్పంచ్ సున్న కొమ్మాలు, ఎంపీటీసీ కట్ల సుధాకర్, రాజుపేట సర్పంచ్ ధర్మి, జమాండ్ల చంద్రమౌళి, మచ్చిక నర్సయ్యగౌడ్, గూళ్ల అశోక్, కట్ల సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజుపేటలో నూతన జీపీ భవనాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

మండలంలోని రాజుపేట గ్రామంలో ఐటీడీఏ నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రారంభించారు. కార్యక్రమంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ బాదావత్ భద్రమ్మ, వైస్ ఎంపీపీ కట్ల సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ ధర్మి, ఎంపీటీసీ లావణ్యప్రసాద్, పాల్గొన్నారు. నర్సంపేట పట్టణ శివారులోని కమలాపురంలో 150మంది వివిధ పార్టీలకు చెందిన యువకులు సుదర్శన్ రెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు.



పల్లె ప్రగతి పాదయాత్రలో పాల్గొన్న గ్రామస్థులు

కేసీఆర్‌ది కుటుంబ పాలన

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వెంకట్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్

పరకాల, జనవరి 05: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ది కుటుంబ పాలన అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వెంకట్ అన్నారు. శుక్రవారం స్థానిక మయూరి గార్డెన్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన వామపక్ష డెమోక్రటిక్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో టీఆర్‌ఎస్, టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ నాయకులు తప్ప మిగతా 31పార్టీల నాయకులను కలుపుకుని 200వివిధ సంఘాల సామాజిక నాయకులతోపాటు ఇతర మేధావులను చేరుస్తున్నామన్నారు. ఫ్రంట్‌తో రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాలలో పోటీ చేస్తామని పేర్కొన్నారు. వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి, నారాచంద్రబాబునాయుడుల పాలనను కలగలిపితే కేసీఆర్ పాలనవుతుందన్నారు. రూరల్ జిల్లా కేంద్రాన్ని నేటివరకు ఎక్కడో కూడా చెప్పడంలేదన్నారు. పరకాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించినప్పటికీ నేటికీ కార్యాచరణ లేదన్నారు. పరకాల ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడంలో చూపిన శ్రద్ధ రెవెన్యూ డివిజన్ ఏర్పాటులో చూపించడంలేదని విమర్శించారు. ప్రతీఏటా 2లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పి మూడు సంవత్సరాలపేరిట 27వేల ఉద్యోగాలిచ్చారని అన్నారు. మంద కృష్ణను జైలులో పెట్టే అవసరం లేదన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వి.రమణ, జిల్లా కార్యదర్శి ఎం.చుక్కయ్య, సీహెచ్.రంగయ్య, మండల కార్యదర్శి నక్కచిరంజీవి, జయశంకర్ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బందుసాయిలు, మండల కమిటీ సభ్యులు రఘుపతి, అశోక్, సురేష్, శ్రీకాంత్, ఐలయ్య, రాజు, మల్లయ్య పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, జనవరి 5 : రాష్ట్రంలో రైతు సంక్షేమానికి సీఎం కేసిఆర్ కృషిచేస్తున్నాడని పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామంలో కాంగ్రెస్ నుంచి చిక్కొండ చంద్రయ్య, సంపత్, సాంబరాజులు టీఆర్‌ఎస్‌లో చేరారు. వారిని ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అంతకుముందు ఇటీవల మరణించిన తిరుపతమ్మ, కొంరమ్మ, ప్రతాప్ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019 సార్వత్రిక ఎన్నికల్లో టీఆర్‌ఎస్ పార్టీని ప్రజలు ఆదరించి మంచి మెజార్టీ ఇవ్వాలన్నారు. రైతులకు ఏ ప్రభుత్వం ఇవ్వని రీతిలో 24 గంటల విద్యుత్‌ను ఇచ్చి దేశంలోనే చరిత్రను తిరగరాశాడని తెలిపారు. కార్యక్రమంలో జీనుగు అనిమిరెడ్డి, మునావత్ నర్సింహనాయక్, ప్రభాకర్, సుదర్శన్‌రెడ్డి, ఎండీ నయీం, సురేశ్, ఆకుల సురేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దయాకర్‌రావు

అర్బన్ ఎస్సీ కార్పొరేషన్ ఇన్‌చార్జి ఈడీగా సురేష్

వరంగల్ రూరల్ కలెక్టరేట్, జనవరి 5: వరంగల్ అర్బన్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఇన్‌చార్జి ఈడీగా రూరల్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సురేష్‌ను నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ వైస్‌చైర్మన్, ఎండీ భూక్య లచ్చిరాం ఉత్తర్వులు జారిచేశారు. ఈసందర్భంగా సురేష్ కలెక్టర్ అమ్రపాలి కాట అనుమతితో విధుల్లో చేరారు. సురేష్ నియామకంపై అర్బన్ జిల్లాలోని ఎస్సీ కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు, దళిత సంఘాల నాయకులు హర్షంవ్యక్తం చేశారు. మూడేళ్లుగా మూలకు పడిన ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఎంపికను వెంటనే చేపట్టి నిరుద్యోగులకు రుణాలను అందించాలని వారు కోరారు.



తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఏర్పాటు



జిల్లా కన్వీనర్‌గా సందెల సునిల్

గీసుగొండ, జనవరి 5: తెలంగాణ సాధనకోసం ప్రాణాలను అర్పించిన వారందరిని ప్రభుత్వం ఆదుకోవాలని అదే విధంగా ఉద్యమ సమయంలో పలు కష్టనష్టాలకు ఓర్చిన అందరికి తగిన న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం నేతలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉద్యమకారుల సంఘాన్ని ఏర్పాటు చేసుకున్న అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం ఉద్యమించిన వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూరల్ జిల్లా కన్వీనర్‌గా సందెం సునిల్, కోకన్వీనర్లుగా చింతం సదానందం, పెండ్లి మహిపాల్‌రెడ్డి, పోలెపాక ఆరోగ్యం, బొచ్చు కుమార్, అంకతి రవి, మిద్దెపాక విజయ్, సభ్యులుగా గుర్రం రఘు, తరగల ప్రసాద్, కొంగ సురేందర్, కౌడగాని శంకర్, బండారి భిక్షపతి, గుండేటి కోర్నెల్, తాళ్లపెల్లి ఉమ, మీరుపెల్లి మోహన్, గంగుల రమేష్, వేల్పుల రమేష్, పాముల రమేష్, సవటి అప్పారావు, లకిడె రామారావు, దుప్పటి శంకర్, గుర్రం కృష్ణ, గండు ప్రకాష్, గాదె సందీప్, బండి రమేష్, కుంటిమల్ల రాజు, ఎలకంటి భాస్కర్‌లను ఎన్నుకున్నారు.

సంక్షిప్త వార్తలు



సమావేశంలో మాట్లాడుతున్న సంక్షేమ అధికారి మల్లేషం

'వందశాతం ఉత్తీర్ణత సాధించాలి'

నర్సంపేట టౌన్, జనవరి 5: పదోతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా సాంఘీక సంక్షేమ అభివృద్ధి అధికారి మల్లేషం అన్నారు. పట్టణంలోని ఎస్సీ బాలుర వసతిగృహంలో అన్ని వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు వివిధ సబ్జెక్టుల్లో నిపుణులైన ఉపాధ్యాయులతో శుక్రవారం శిక్షణ ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతీ సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఆయాసబ్జెక్టు ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా విద్యపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో సహాయ సంక్షేమ అభివృద్ధి అధికారి పి.రవీందర్‌రెడ్డి, సుదర్శన్‌రావు, వార్డెన్‌లు సదానందం, సమ్మయ్య, శ్రీనివాస్, రవి, మధు, విజయ్‌కుమార్, పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న శేఖర్

మరుగుదొడ్ల పనుల పరిశీలన

చెన్నారావుపేట, జనవరి 5: మండ లంలోని లింగగిరి గ్రామంలో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను శుక్రవారం అధికారులు ఇంటింటికి తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో కట్టాశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి మొదటి విడతలో మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఇంకా పూర్తి కాలేదన్నారు. మహిళలు తమ ఆత్మగౌరవం కోసం ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. 95శాతం పూర్తి చేస్తే ఓడీఎఫ్ గ్రామంగా ప్రకటిస్తామన్నారు. 15 రోజులల్లో నిర్మాణ పనులు పూర్తి చేయలని సూచించారు. ఎంపీపీ జక్క అశోక్, జడ్పీటీసీ రాంరెడ్డి, సర్పంచ్ గణేష్, ఎంపీడీవో లక్ష్మీప్రసన్న, ఏపీవో జాకబ్, ఏపీఎం ఈశ్వరయ్య, ఉపసర్పంచ్ సాగర్, రాజు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో గుడిసె దగ్ధం

సంగెం, జనవరి 5 : గ్రామానికి చెందిన చెలుకపల్లి వెంకటయ్య పూరి గుడిసె విద్యుదాఘాతంతో దగ్ధమైంది. శుక్రవారం ఎంపీటీసీ గన్ను శారదతో పాటు పలువురు బాధితుడిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కొలుకనూరి రవీందర్, వెంకటయ్య, వేల్పుల కుమారస్వామి, దబ్బెట యాకయ్య పాల్గొన్నారు.





లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.
- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

ఈ షోకు 'లైట్అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

✧ లైట్అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.
✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.
✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.
✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?

How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?




పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడుతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.


జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..........
2. భవంవై ▶..........
3. శ్చితానిర్థం ▶..........
4. ధుబంత్రులుమి ▶..........
5. కరాపోలుక ▶..........

ఆణిముత్యం

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.




జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

shoe
duck
doll
globe
block
green



x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్



1. LICPOE ____
2. IRF ____
3. RICME ____
4. MMCOISIONRE ____
5. SPINEORCT ____


దారి కనుక్కోండి



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), **జతపరచండి:** 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, **పొడుపు కథ :** మేఘం, **జంతర్‌మంతర్ :** 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు

నేడు ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో...

ముత్యాల ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీలు జరిగే కళాశాల

నర్సంపేట టౌన్, జనవరి 05: వరంగల్‌రూరల్ జిల్లా నర్సంపేటపట్టణంలోని ద్వారక పేట రోడ్‌లో గల కాకతీయ గ్రాడ్యుయేట్ జూనియర్ కళాశాలలో నేడు(శనివారం) ఉదయం 9గంటలకు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు జరగనున్నాయి.

ఈ పోటీల్లో మహిళలు మాత్రమే పాల్గొన్నాలి, ఈ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన మహిళలు, చిన్నారులు చుక్కల ముగ్గులు మాత్రమే వేయాల్సి ఉంటుంది. ముగ్గుల రంగులు ఎవరికి వారే వెంట తెచ్చుకోవాలి. ముగ్గు వేయడానికి గరిష్ట సమయం 2గంటలు, పోటీల్లో పాల్గొనే వారు కళాశాలలో జరిగే పోటీలు హాజరుకావాలి. ఈ ముత్యాల ముగ్గుల పోటీల్లో ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ హరిత, ప్రత్యేక ఆహ్వానితులుగా నర్సంపేట ఏసీపీ సునీత, నగర పంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకట్‌నారాయణగౌడ్, కమిషనర్ మల్లికార్జునస్వామి, స్థానిక ఎంపీడీవో రమాదేవి, ఐసీడీఎస్ సీడీపీవో పద్మ, కాకతీయ గ్రాడ్యుయేట్ కళాశాల డైరెక్టర్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వీరమల్ల మాధవరెడ్డి, ఏవో వీరారెడ్డి హాజరుకానున్నారు. ఈ పోటీలను వివిధ పార్టీల నాయకులు, పర్యవేక్షించడానికి రానున్నారు.

పీఆర్‌టీయూ భవనాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తా..

- సీఎంతో మాట్లాడి అధిక నిధులకు కృషి
- డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో కొండా మురళి స్పష్టం


డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు

వరంగల్ రూరల్ కలెక్టరేట్,జనవరి 5: పీఆర్‌టీయూ సంఘం భవనాల నిర్మాణానికి తన వంతుగా ఎమ్మెల్సీ కోటా నుంచి నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నారు. శుక్రవారం హన్మకొండలోని కొండా మురళి నివాసంలో పీఆర్‌టీయూ రూరల్ జిల్లా సంఘం అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎడ్ల ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పీఆర్‌టీయూ నూతన సంవత్సర డైరీని ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని జిల్లా కేంద్రాల ఏర్పాటు అనంతరం వాటి సమీపంలో పీఆర్‌టీయూ సంఘం నూతన భవనాల నిర్మాణాన్ని చేపట్టేందుకు నిధులు కేటాయించనున్నట్లు ఆయన సంఘం నేతలకు హామీ నిచ్చారు. ఇందుకోసం అవసర మనుకుంటే అధిక నిధులు వెచ్చించేందుకు సీఎం కేసీఆర్‌తో మాట్లాడి నిధుల కేటాయింపు జరిగేలా కృషి చేస్తానని ఆయన అన్నారు.

కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు తిరుపతిరెడ్డి, వడ్డెపల్లి పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.